# విశాల భారతి

తెలుగు దినపత్రిక

15-04-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 104






## ట్రంప్, మోడీ కీలక చర్చలు

- పశ్చిమాసియా యుద్ధ భయాలపై ట్రంప్, మోదీ ఫోన్ సంభాషణ
- సముద్ర వాణిజ్య మార్గం సురక్షితంగా ఉండాలని నిర్ణయం
- భారత్-అమెరికా బంధాన్ని మరింత బలోపేతం చేయాలని తీర్మానం
- ఇరాన్ కాల్పుల విరమణ తర్వాత ఇద్దరు నేతల మధ్య మొదటి చర్చ
- మధ్యప్రాచ్య శాంతిలో భారత్ పాత్రను ఆహ్వానించిన అమెరికా
- ఇరాన్‌పై ఆంక్షల నేపథ్యంలో ఈ భేటీ అత్యంత కీలకంగా మారింది

04

## అన్యాయం చేయొద్దు



- ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ
- డీలిమిటేషన్‌పై అన్ని పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలి
- సీట్ల పెంపుతో ముడిపెట్టకుండా ఇప్పుడే అమలు చేయాలి
- జనాభా లెక్కల ప్రకారం సీట్లు పెంచితే మనకు అన్యాయం
- కేంద్రం మాట విన్నందుకు దక్షిణాదిని శిక్షించడం సరికాదు
- ఇప్పటికే నిధుల్లో అన్యాయం జరుగుతోందని రేవంత్ ఆందోళన
- అభివృద్ధి, ఆర్థిక ప్రగతి ఆధారంగా సీట్లు కేటాయించాలి

03



తెలంగాణ గడ్డపై ఆకాశమే హద్దుగా నిలిచిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహా విగ్రహం చుట్టూ ఇప్పుడు రాజకీయ విమర్శల సెగలు రాజుకుంటున్నాయి. దేశంలోనే ఎక్కడా లేని విధంగా 125 అడుగుల ఎత్తుతో సగర్వంగా నిలిచిన ఆ విగ్రహం, కేవలం ఒక కట్టడంగానే మిగిలిపోతోందా అన్న ఆవేదన సామాన్యుల్లో వ్యక్తమవుతోంది. రాజ్యాంగ నిర్మాతపై తమకున్న అపారమైన గౌరవానికి ప్రతీకగా ఈ స్మృతి చిహ్నాన్ని నిర్మించామని గత పాలకులు గొప్పగా చాటుకున్నప్పటికీ, ఆచరణలో మాత్రం ఆ మాటలు నీటి మూటలుగానే మారుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అధికారం కోల్పోయిన తర్వాత అదే విగ్రహాన్ని సందర్శించేందుకు, నివాళులర్పించేందుకు గులాబీ దళపతి వెనకడుగు వేయడం రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తోంది. శంకుస్థాపన చేసిన ఏడేళ్ల తర్వాత కొలువుదీరిన ఈ విగ్రహం, నేడు రాజకీయ ప్రాధాన్యతను కోల్పోయి కేవలం పర్యాటక కేంద్రంగా మారుతుండటం శోచనీయం.

# మహనీయుడికి దక్కని గౌరవం

**భారీ విగ్రహాన్ని కట్టినా, కేసీఆర్ నివాళులర్పించకపోవడంపై విమర్శలు**



- ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం కూడా ప్రాధాన్యత ఇవ్వడం లేదు
- జనం నిలదీయడంతో చివరి నిమిషంలో కేటీఆర్ నివాళి
- అధికారం ఉన్నప్పుడే విగ్రహాలు గుర్తుకొస్తాయా అని ప్రశ్న
- రూ. 170 కోట్లు పెట్టినా ఇది సెల్ఫీ స్పాట్‌గానే మిగిలింది
- కట్టిన వారే పట్టించుకోకపోవడం ద్వంద్వ నీతికి నిదర్శనం
- మ్యూజియం, ఆడిటోరియం వంటి ముచ్చట్లు మాటలకే పరిమితం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గత ఏడాది ఏప్రిల్ 14న ఎన్నికల వేడి తారాస్థాయిలో ఉన్న సమయంలో ఈ విగ్రహాన్ని అత్యంత వైభవంగా ఆవిష్కరించారు. ఆ రోజు అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్‌ను ప్రత్యేక అతిథిగా పిలిచి, భారీ సభ నిర్వహించిన కేసీఆర్, ఆ తర్వాత విగ్రహం వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. 2026 ఏప్రిల్ 14 నాటికి మూడు వసంతాలు గడిచినా, ఒక్కసారి కూడా ఆయన ఈ విగ్రహం వద్దకు వచ్చి నివాళులు అర్పించలేదన్నది కాదనలేని సత్యం. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టామని, తన ఛాంబర్ నుంచి ఆ విగ్రహాన్ని చూసినప్పుడల్లా స్ఫూర్తి కలుగుతుందని నాడు మురిసిపోయిన నేతకు, నేడు అదే విగ్రహం వద్దకు వచ్చే తీరిక లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. గజ్వేల్ ఫామ్‌హౌస్‌కే పరిమితమైన ఆయన వైఖరిని చూసి, భీమ్ అనుచరులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం విగ్రహం వద్దకు వెళ్లకుండా, తెలంగాణ భవన్‌లో కేవలం చిత్రపటానికి పూలమాల వేసి మమ అనిపించడం చర్చనీయాంశమైంది. అయితే సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలు, పార్టీ శ్రేణుల నుంచి ఎదురవుతున్న ఒత్తిడితో చివరి నిమిషంలో మేల్కొని విగ్రహం వద్దకు వెళ్లాల్సి వచ్చింది. ప్రజల నుంచి నిరసనలు వ్యక్తమయ్యాక గానీ అక్కడికి వెళ్లకపోవడం, వారి చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది. అధికారం ఉన్నప్పుడు ఒకలా, లేనప్పుడు మరొకలా ప్రవర్తించడం రాజకీయ నాయకులకు పరిపాటే అయినప్పటికీ, రాజ్యాంగం అందించిన హక్కులతోనే గద్దెనెక్కిన వారు ఆ మహనీయుడిని విస్మరించడం సమంజసం కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సుమారు 170 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ఈ కట్టడం కేవలం ప్రచారానికే పరిమితమైందా అన్న ప్రశ్న ఉదయిస్తోంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ విగ్రహం కింద అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన మ్యూజియం, మేధావుల చర్చల కోసం ఆడిటోరియం వంటివి ఉండాలి. కానీ ప్రస్తుతం అక్కడికి వెళ్తున్న సందర్శకులకు నిరాశే ఎదురవుతోంది. సందర్శకులు దూరం నుంచి సెల్ఫీలు

మిగతా 3లో..



## మహిళా రిజర్వేషన్ పేరుతో కొత్త డ్రామా!

- మహిళా రిజర్వేషన్ బిల్లు చెల్లని చెక్కు వంటిదని కవిత ఎద్దేవా
- ఎన్నికల్లో లబ్ధి కోసమే బీజేపీ ఈ డ్రామా ఆడుతోందని విమర్శ
- రిజర్వేషన్లకు డిలిమిటేషన్ నిబంధన పెట్టడాన్ని తప్పుబట్టారు

02

## డీలిమిటేషన్‌తో సౌత్ ఓటమి..!

- సీట్ల పెంపుతో ఉత్తరాది ఆధిపత్యం పెరిగి, దక్షిణాది రాజకీయ శక్తి తగ్గుతుంది
- భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో దక్షిణాది పాత్ర నామమాత్రం కావచ్చు
- ఏప్రిల్ 16 పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై కీలక చర్చ
- విపక్షాల వ్యతిరేకత ఉన్నా.. ఎన్డీయే మద్దతుతో బిల్లు గట్టెక్కే ఛాన్స్
- ఎంపీ సీట్ల వ్యత్యాసం ఉత్తర-దక్షిణాల మధ్య కొత్త చిచ్చు పెట్టవచ్చు
- 129 మంది దక్షిణాది ఎంపీలు కలిస్తేనే ప్రాంతీయ ప్రయోజనాలు దక్కుతాయి

02





## డీలిమిటేషన్‌పై బండి, కిషన్ రచ్చ రచ్చ

- బండి, కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేశారు
- 50శాతం సీట్ల పెంపు వల్ల ఉత్తరాది ఆధిపత్యం పెరిగి మనకు అన్యాయం
- కుటుంబ నియంత్రణ పాటించినందుకు దక్షిణాదిని కేంద్రం శిక్షిస్తోంది
- సీట్లు పెరిగితే పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే మన ప్రాతినిధ్యం తగ్గుతుంది
- అదనపు సీట్లలో సగం అభివృద్ధి చెందిన దక్షిణాదికే ఇవ్వాలి
- జీఎస్టీ, అభివృద్ధి ఆధారంగా సీట్ల కేటాయింపు ఉండాలి

02



రెడ్ల సపోర్ట్‌తోనే పీసీసీ చీఫ్‌గా

## మహేష్ గౌడ్

- రెడ్లు, బీసీల మధ్య చిచ్చు పెట్టొద్దని జగ్గారెడ్డి హితవు
- రాజగోపాల్ రెడ్డిని కూడా కేబినెట్‌లోకి తీసుకోవాలి
- ఎమ్మెల్యేగా గెలవాలంటే రూ. 100 కోట్లు ఖర్చవుతోంది
- కోమటిరెడ్డి సరదాగానే తనను పీసీసీ చీఫ్ అన్నారు

03

## బిహార్ నూతన సీఎంగా సామ్రాట్ చౌదరి



- బిహార్ ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ పేరు ఖరారైంది
- నీతీశ్ కుమార్ వైదొలగడంతో బీజేపీ రాష్ట్ర పగ్గాలను చేపట్టింది
- ఎమ్మెల్యేలంతా సమ్రాట్ చౌధరీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు
- 243 స్థానాలున్న బిహార్ అసెంబ్లీలో ఎన్డీయేకు 202 మంది సభ్యుల మద్దతు
- బిహార్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని సమ్రాట్ వెల్లడి
- బుధవారం లోక్‌భవన్‌లో సీఎంగా సమ్రాట్ చౌధరీ బాధ్యతలు

**విశాలభారతి, జాతీయం:**

బిహార్ రాజకీయాల్లో సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నాయకుడు సమ్రాట్ చౌధరీ పేరు ఖరారైంది. ప్రస్తుత ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంతో ఏర్పడిన రాజకీయ శూన్యాన్ని భర్తీ చేస్తూ బీజేపీ పగ్గాలను చేపట్టింది. పట్నాలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యేలందరూ

మిగతా 3లో..

## డీలిమిటేషన్‌పై కేటీఆర్ యూటర్న్



- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయమని తీవ్రంగా వ్యతిరేకించారు
- కేంద్రం ప్రతిపాదించిన సీట్ల పెంపును సమర్థిస్తున్నారు
- వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌పై ద్వంద్వ నీతి అని మండిపడ్డారు
- ఏడాదిలోనే వైఖరి మార్చుకోవడం రాజకీయంగా హాట్ టాపిక్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** దేశ రాజకీయ యవనికపై నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి వేడిని రాజేస్తోంది. ముఖ్యంగా తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు ఈ వ్యవహారంపై అనుసరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. ఏడాది కాలం వ్యవధిలోనే ఒకే అంశంపై పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేయడం ద్వారా ఆయన సొంత పార్టీ శ్రేణులను సైతం విస్మయానికి గురిచేస్తున్నారు. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం గళమెత్తిన నాయకుడు, ఇప్పుడు కేంద్రం ప్రతిపాదిత విధానాలకు వత్తాసు పలకడం వెనుక ఉన్న వ్యూహమేమిటో ఎవరికీ అంతుచిక్కడం లేదు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే మిన్నగా భావిస్తున్నారా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. గతంలో చెన్నై వేదికగా జరిగిన జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో కేటీఆర్ గళం

మిగతా 2లో..

# డీలిమిటేషన్‌తో సౌత్ ఓటమి..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశ రాజకీయాల్లో ఇప్పుడు గడబిడ రేపుతున్న అంశం నియోజకవర్గాల పునర్విభజన. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల వేళ ఈ అంశంపై చర్చ మొదలుకావడంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఒకరకమైన ఆందోళన కనిపిస్తోంది. జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్యను పెంచాలని భావిస్తే అది అక్షరాలా అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు శాపంగా మారే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ఉన్న 543 లోక్ సభ స్థానాలను మరో 50 శాతం పెంచాలని చూస్తే ఆ పెరుగుదల మొత్తం ఉత్తరాది రాష్ట్రాలకే వరంగా మారుతుంది. కుటుంబ నియంత్రణను పక్కాగా అమలు చేసి అక్షరాస్యతలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలు ఇప్పుడు తమ రాజకీయ ప్రాధాన్యతను కోల్పోయే స్థితికి చేరుకుంటున్నాయి. ఇన్నాళ్లూ దేశాన్ని నడిపించే చక్రం తిప్పిన దక్షిణాది నేతలు రేపు కేవలం నామమాత్రపు పాత్రలకే పరిమితం కావాల్సి వస్తుందని విశ్లేషకులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళల నుంచి కలిపి కేవలం 129 మంది ప్రతినిధులు మాత్రమే ఉన్నారు. మిగిలిన 400 పైగా స్థానాల్లో మెజారిటీ వాటా ఉత్తరాది రాష్ట్రాలదే కావడం గమనార్హం. ఒకవేళ సీట్ల సంఖ్యను పెంచాలన్న ప్రతిపాదన అమలైతే ఉత్తరాదికి దక్షిణాదికి మధ్య ఉన్న ఈ వ్యత్యాసం ఏకంగా 600 స్థానాలకు చేరుకునే అవకాశం కనిపిస్తోంది. అంటే డీలిమిటేషన్ ప్రక్రియ ముగిశాక దక్షిణాది రాష్ట్రాల వాణి ఢిల్లీ నడిబొడ్డున మరింత బలహీనపడటం ఖాయం. జనాభాను నియంత్రించినందుకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సింది పోయి శిక్ష విధిస్తున్నట్లుగా ఈ నిర్ణయం ఉందని మేధావులు గట్టిగా వాదిస్తున్నారు. దేశాభివృద్ధికి భారీగా పన్నులు చెల్లిస్తున్న రాష్ట్రాలకు రాజకీయంగా ప్రాధాన్యత తగ్గించడం సమాఖ్య స్ఫూర్తికే విఘాతమని వారు గుర్తు చేస్తున్నారు. గత చరిత్రను పరిశీలిస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడినా దక్షిణాది ఎంపీల పాత్ర ఎంతో కీలకంగా ఉండేది. నేషనల్ ఫ్రంట్ నుంచి మొదలుకొని యునైటెడ్ ఫ్రంట్ వరకు ప్రతి కూటమిలోనూ సౌత్ స్టేట్స్ ఎంపీలు కింగ్ మేకర్లుగా వ్యవహరించారు. వాజ్ పేయి నేతృత్వంలోని ఎన్డీయే సర్కారును నిలబెట్టింది ఇక్కడి ప్రతినిధులే. 2024 నుంచి సాగుతున్న ప్రస్తుత మోడీ ప్రభుత్వం కూడా దక్షిణాది ఎంపీల మద్దతుతోనే బలంగా కొనసాగుతోంది. అయితే భవిష్యత్తులో సీట్ల సంఖ్య పెరిగితే ఉత్తరాదిలో గెలిచిన పార్టీకి దక్షిణాది మద్దతు అవసరం లేని పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు కేవలం హిందీ బెల్ట్ రాష్ట్రాల ఓట్లతోనే కేంద్రంలో అధికార పీఠాన్ని దక్కించుకోవచ్చు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాల హక్కులు, నిధుల కేటాయింపులు, ప్రాంతీయ ఆకాంక్షలు పూర్తిగా విస్మరించబడే ప్రమాదం పొంచి ఉంది. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాలు విడిపోతే అది కేవలం భౌగోళిక విచ్ఛిన్నమే అవుతుంది కానీ ఈ సీట్ల పెంపు అనేది దేశాన్ని ఉత్తర, దక్షిణ విభాగాలుగా శాశ్వతంగా వేరు చేసేలా ఉంది. డీలిమిటేషన్ బిల్లుకు ఎవరు మద్దతు ఇస్తారు ఎవరు వ్యతిరేకిస్తారు అన్న లెక్కలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. కేరళలోని 20 మంది ఎంపీలు ముక్తకంఠంతో ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. అటు తమిళనాడులో డీఎంకే కూటమికి చెందిన 39 మంది ప్రతినిధులు బిల్లుకు వ్యతిరేకంగా గళం ఎత్తుతున్నారు. ఈ రెండు రాష్ట్రాలు తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడంలో భాగంగా ఇప్పటికే పోరుబాట పట్టాయి. అక్కడ రాజకీయ బలాబలాలు ఎలా ఉన్నా ప్రాంతీయ ప్రయోజనాల విషయంలో మాత్రం అందరూ ఏకమవుతున్న దృశ్యం కనిపిస్తోంది. ఇది మిగిలిన రాష్ట్రాలకు కూడా ఒక సంకేతంగా నిలుస్తోంది. కర్ణాటక రాజకీయ చిత్రాన్ని చూస్తే అక్కడ 27 మంది ఎంపీలను కలిగిన ఎన్డీయే కూటమి కేంద్రం తెచ్చే బిల్లుకు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. కేవలం ఒకే ఒక్క సీటు కలిగిన కాంగ్రెస్ ప్రతినిధి వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం విషయంలో పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. ఇక్కడ ఎనిమిది మంది కాంగ్రెస్ ప్రతినిధులతో పాటు మజ్లిస్ పార్టీకి చెందిన



ఒక ఎంపీ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. అదే సమయంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బిల్లుకు జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే పార్టీ లైన్ కే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఇక్కడ గొంతు కొంత చీలిపోతోంది. ఇక్కడి నుంచి వెళ్ళే గొంతులు రెండుగా చీలితే అది ఢిల్లీ స్థాయిలో పెద్దగా ప్రభావం చూపలేదనే చర్చ కూడా సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో 25 మంది ప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇందులో ఎన్డీయే కూటమిలో ఉన్న పార్టీలకు 21 మంది ఎంపీలు ఉండగా వైసీపీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. రాజకీయ విశ్లేషణల ప్రకారం చూస్తే ఏపీకి చెందిన 25 మంది ఎంపీలు కూడా డీలిమిటేషన్ బిల్లుకు లోక్ సభలో మద్దతు తెలిపే అవకాశం మెండుగా ఉంది. టెక్నికల్ గా అధికార ప్రతిపక్షాలు వేరుగా ఉన్నా జాతీయ రాజకీయాల దృష్ట్యా వీరంతా కేంద్రానికి అనుకూలంగా ఓటు వేయొచ్చని సమాచారం. ఇలా జరిగితే మొత్తం దక్షిణాది నుంచి బిల్లుకు అనుకూలంగా 60 మంది మద్దతు లభిస్తే వ్యతిరేకించే వారి సంఖ్య 69 కి చేరుతుంది. స్వల్ప ఆధిక్యంతో వ్యతిరేకత కనిపించినా మెజారిటీ రాష్ట్రాల మద్దతు లేకపోవడం వల్ల దక్షిణాది వాదన నీరుగారిపోయే అవకాశం ఉంటుంది. రాష్ట్రాల మధ్య ఉన్న రాజకీయ వైషమ్యాలను పక్కన పెట్టి ప్రాంతీయ ప్రయోజనాల కోసం 129 మంది ఎంపీలు ఏకతాటిపైకి రావడం ఇప్పుడు అత్యవసరం. నంబర్ గేమ్ లో ఓడిపోతే భవిష్యత్తు తరాలు తీరని అన్యాయానికి గురవుతాయి. అభివృద్ధికి జనాభా పెరుగుదలే కొలమానంగా మారితే బాధ్యతాయుతంగా వ్యవహరించిన రాష్ట్రాలు ఎప్పటికీ వెనుకబడిపోతాయి. కేంద్రంలో తమ మాట చెల్లుబాటు కావాలంటే ఐక్యతే ఏకైక మార్గం. ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా విస్ఫోటనం జరుగుతుంటే దాన్ని అరికట్టినందుకు దక్షిణాదికి బహుమతి ఇవ్వాల్సింది పోయి సీట్ల కోత పెట్టడం ఏ విధంగా సమంజసమన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకవేళ ఇప్పుడే గొంతు పెంచకపోతే దక్షిణాది రాష్ట్రాలు కేవలం కేంద్రం నుంచి వచ్చే ఆదేశాలను పాటించే కింది స్థాయి పాలక విభాగాల స్థాయికి పడిపోయే ముప్పు ఉంది. సీట్ల పెంపు అనేది కేవలం ఒక సంఖ్యకు సంబంధించిన విషయం కాదు. అది రాష్ట్రాల ఆత్మగౌరవం, ఆర్థిక వనరుల వాటా, కేంద్రంపై ఒత్తిడి తెచ్చే శక్తికి సంబంధించినది. ప్రస్తుత గణాంకాల ప్రకారం చూస్తే ఉత్తరాది ఎంపీల సంఖ్య భారీగా పెరిగితే అక్కడ గెలిచిన వారు దక్షిణాది రాష్ట్రాల అవసరాలను గుర్తించే స్థితిలో ఉండరు. కేంద్ర బడ్జెట్ కేటాయింపుల నుంచి అభివృద్ధి పథకాల వరకు అన్నిటిలోనూ వివక్ష మొదలయ్యే ఛాన్స్ ఉంది. దక్షిణాది రాష్ట్రాలు ఉత్పత్తి చేసే సంపదను ఉత్తరాది రాష్ట్రాల అభివృద్ధికి తరలించే ప్రక్రియ ఇప్పటికే నడుస్తోంది. సీట్లు కూడా తగ్గిపోతే ఈ ధోరణి మరింత పెరిగిపోతుంది. అందుకే అన్ని రాజకీయ పక్షాలు తమ పార్టీ జెండాలను పక్కన పెట్టి ప్రాంతీయ ప్రయోజనాలే పరమావధిగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. మేధావులు హెచ్చరిస్తున్నట్లుగా సీట్ల పునర్విభజన అనేది దేశంలో కొత్త నినాదాలకు వేదిక కాకూడదు. ఉత్తర, దక్షిణ విభజన రేఖ మరింత గాఢంగా మారితే అది దేశ సమగ్రతకే ప్రమాదం తెస్తుంది. నియోజకవర్గాల సరిహద్దులు మార్చేటప్పుడు కేవలం జనాభాను మాత్రమే కాకుండా ఆర్థిక వృద్ధిని, సామాజిక అభివృద్ధిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అలా కాకుండా కేవలం తలల లెక్కింపు ఆధారంగా సీట్లు కేటాయిస్తే అది ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుంది. నియోజకవర్గాల పరిమాణం పెరగడం వల్ల పాలనాపరమైన ఇబ్బందులు వస్తాయని కొందరు వాదిస్తున్నా దాని వెనుక ఉన్న రాజకీయ మతలబును దక్షిణాది రాష్ట్రాలు పసిగట్టాలి. కేంద్రం ప్రవేశపెట్టబోయే బిల్లులో దక్షిణాదికి భరోసా కల్పించే నిబంధనలు ఉండేలా ఒత్తిడి తేవాలి. అంతిమంగా డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తు ఈ 129 మంది ఎంపీల చేతుల్లోనే ఉంది. వారు పార్టీ ప్రయోజనాల కంటే మట్టి ప్రయోజనాలకే పెద్దపీట వేయాలి. ఒకవేళ బిల్లు పాస్ అయితే అది దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాబల్యానికి మరణశాసనం రాసినట్టే అవుతుంది. ఢిల్లీ పీఠం ఎవరికి దక్కాలనేది దక్షిణాది డిసైడ్ చేసే రోజులు పోయి ఉత్తరాది చెప్పినట్లు ఇక్కడ వినాల్సిన రోజులు వస్తాయి. ఈ విపత్కర పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని, ప్రాంతాన్ని కాపాడుకోవాలంటే ప్రతిపక్షాలు, అధికార పక్షాలు ఏకమవ్వాలి. మరి రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో మన ఎంపీలు ఎలా వ్యవహరిస్తారో, దక్షిణాది ఆత్మగౌరవాన్ని ఎలా కాపాడతారో వేచి చూడాల్సిందే. కాలం ఇచ్చే తీర్పు కోసం దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

## డీలిమిటేషన్‌పై కేటీఆర్ 'యూటర్న్'

మొదటిపేజీ తరువాయి

వినిపించిన తీరు ఆనాడు ఎందరినో ఆకట్టుకుంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలను కేంద్రం శిక్షిస్తోందని ఆయన ఆనాడు నిప్పులు చెరిగారు. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు లోక్‌సభ స్థానాల సంఖ్యను తగ్గించడం అంటే సమాఖ్య స్ఫూర్తిని తుంగలో తొక్కడమేనని తేల్చి చెప్పారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే విభజన చేపడితే ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం పెరుగుతుందని, తద్వారా దక్షిణాది గొంతుక నొక్కివేతకు గురవుతుందని హెచ్చరించారు. ఆనాడు ఆయన చేసిన ప్రసంగం దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీల ఆలోచనలకు ప్రతిరూపంగా నిలిచింది. అభివృద్ధిని, ఆర్థిక క్రమశిక్షణను పరిగణనలోకి తీసుకోకుండా కేవలం తలల గణన ఆధారంగా పార్లమెంటు సీట్ల కేటాయింపు జరపడం అన్యాయమని ఆయన వాదించారు. దేశ జీడీపీలో మూడో వంతుకు పైగా వాటాను అందిస్తున్న దక్షిణాదికి, రాజకీయ నిర్ణయాధికారంలోనూ అదే స్థాయి ప్రాతినిధ్యం ఉండాలని డిమాండ్ చేశారు. అక్షరాస్యత, సామాజిక పురోగతి వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకోవాలని కోరుతూనే, నియోజకవర్గాల సంఖ్య పెంచడం వల్ల ప్రాంతీయ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే తరాల మనుగడ కోసమైనా ఈ విభజన విధానాన్ని అడ్డుకోవాలని ఆనాడు ఆయన పిలుపునిచ్చారు. సరిగ్గా ఏడాది గడిచేసరికి కేటీఆర్ తన రాజకీయ వైఖరిని పూర్తిగా మార్చుకున్నారు. మంచిర్యాల పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. కేంద్రం ప్రతిపాదించిన 50 శాతం ప్రోరేటా విధానాన్ని ఇప్పుడు ఆయన సమర్థిస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లో సమాన నిష్పత్తిలో సీట్లు పెంచితే వచ్చే నష్టమేమిటని ప్రశ్నిస్తున్నారు. గతంలో ఈ విధానం వల్ల దక్షిణాది ప్రాధాన్యత తగ్గుతుందని వాదించిన వారే, ఇప్పుడు దీనివల్ల ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని చెప్పడం విశేషం. సీట్ల సంఖ్య పెరగడం వల్ల కొత్త తరం నాయకులు అసెంబ్లీ, పార్లమెంటు గడప తొక్కే అవకాశం ఉంటుందని ఆయన వింత వాదనను తెరపైకి తెచ్చారు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రత్యర్థి పార్టీలను విమర్శించే క్రమంలో తన పాత వైఖరిని ఆయన పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రక్రియను వ్యతిరేకించడాన్ని కేటీఆర్ తప్పుపడుతున్నారు. కొత్త నాయకత్వం వస్తుందనే భయంతోనే హస్తం పార్టీ అడ్డుపడుతోందని ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు తాను లేవనెత్తిన ప్రాథమిక సూత్రాలను కాదని, ఇప్పుడు కేవలం ఒక పార్టీని విమర్శించేందుకే కేంద్రం నిర్ణయాలను ఆహ్వానించడం విడ్డూరంగా ఉంది. ఫెడరలిజం గురించి గొంతు చించుకునే నాయకులు, రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి గండి పడేలా నిర్ణయాలు తీసుకుంటుంటే మౌనంగా ఉండటం చర్చకు దారితీస్తోంది. బీఆర్ఎస్ పార్టీకి సంబంధించి ఇది ఒక పెద్ద వైరుధ్యంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడుతున్నామని చెప్పుకునే పార్టీ, దక్షిణాది ప్రయోజనాలను పణంగా పెట్టే అంశాలపై ఇలాంటి మలుపులు తీసుకోవడం కేడర్ ను గందరగోళంలోకి నెట్టేస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడటం వల్ల నాయకత్వంపై విశ్వసనీయత తగ్గే ప్రమాదం ఉందని రాజకీయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో స్టాలిన్ తో కలిసి జరిపిన పోరాటం కేవలం ఫోటోలకే పరిమితమైందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు తలొగ్గి తన స్వరాన్ని మార్చుకోవడం వెనుక లోతైన రాజకీయ వ్యూహం ఉందా అనే కోణంలో విశ్లేషణలు సాగుతున్నాయి. భవిష్యత్తులో కేంద్రంతో సఖ్యతగా ఉండాలనే ఉద్దేశంతోనే కేటీఆర్ ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని కొందరు భావిస్తున్నారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రయోజనాలకు అత్యంత కీలకమైన డీలిమిటేషన్ వంటి అంశాలపై నిలకడ లేని వైఖరి ప్రదర్శించడం సరైన పద్ధతి కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తెలంగాణ వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రానికి ఈ విభజన వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేయకుండా కేంద్రానికి మద్దతు తెలపడం ఆత్మహత్యాసదృశ్యమనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నేతల వ్యాఖ్యలు ఎప్పుడూ ప్రజల పక్షానే ఉండాలి. నియోజకవర్గాల విభజన అనేది కేవలం సీట్ల పెంపుదల మాత్రమే కాదు, అది ఒక ప్రాంతం యొక్క రాజకీయ ఉనికిని నిర్ణయించే అంశం. కేవలం కొత్త నాయకులకు అవకాశం దొరుకుతుందనే సాకుతో రాష్ట్ర ప్రాధాన్యతను తగ్గించే నిర్ణయాలను సమర్థించడం సరికాదు. కేటీఆర్ తన గత ప్రసంగాలలో చెప్పినట్లుగా, జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు కేంద్ర నిధుల విషయంలోనే కాకుండా రాజకీయ నిర్ణయాల్లోనూ ప్రభావం కోల్పోతాయి. ఈ వాస్తవాన్ని విస్మరించి ఇప్పుడు యూ టర్న్ తీసుకోవడం పట్ల సామాన్య ప్రజానీకంలో సైతం చర్చ నడుస్తోంది.



## మహిళా రిజర్వేషన్ పేరుతో కొత్త డ్రామా!

- మహిళా రిజర్వేషన్ బిల్లు చెల్లని చెక్కు వంటిదని కవిత ఎద్దేవా
- ఎన్నికల్లో లబ్ధి కోసమే బీజేపీ ఈ డ్రామా ఆడుతోందని విమర్శ
- రిజర్వేషన్లకు డిలిమిటేషన్ నిబంధన పెట్టడాన్ని తప్పుబట్టారు
- ఈ నిర్ణయం వల్ల దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ఆవేదన
- ప్రధాని తీరుతో కేవలం ఉత్తరాదికే మేలు జరుగుతుందని ఆరోపణ
- కేంద్రం మోసం చేస్తున్నా, జాగృతి మహిళలకు అండగా ఉంటుంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



హస్తిన వేదికగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం అంకెల గారడీ అని, అది ఆచరణకు సాధ్యం కాని ఒక 'పోస్ట్ డేటెడ్ చెక్' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు బీజేపీ ఆడుతున్న రాజకీయ నాటకమిదని ఆమె విమర్శించారు. దశాబ్దాలుగా చట్టసభల్లో ప్రాతినిధ్యం కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది మహిళల ఆశలపై కేంద్రం నీళ్లు చల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితమైన ఈ బిల్లు అమలులోకి రావడానికి మరికొన్ని దశాబ్దాల కాలం పడుతుందని చెప్పడం మహిళా లోకాన్ని అవమానించడమేనని ఆమె మండిపడ్డారు. ఈ రిజర్వేషన్ల అమలును జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడం వెనుక కేంద్ర పాలకుల కుట్ర దాగి ఉందని కవిత ఆరోపించారు. సాధారణంగా చట్టం చేసిన వెంటనే అమలులోకి రావాల్సిన కోటాకు ఇన్ని సాంకేతిక అడ్డంకులు కల్పించడం మహిళలకు రాజ్యాంగపరమైన హక్కులు కల్పించడంలో కేంద్రానికి చిత్తశుద్ధి లేదని నిరూపిస్తోందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతోందని విమర్శించారు. తక్షణమే అమల్లోకి వచ్చేలా బిల్లులో మార్పులు చేయకుండా కాలయాపన చేయడం ద్వారా 70 కోట్ల మంది మహిళల జీవితాలతో కేంద్రం ఆటలాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను పణంగా పెట్టి కేవలం ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డిలిమిటేషన్ ప్రక్రియను తీసుకురావడం విచారకరమని కవిత అభిప్రాయపడ్డారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణ భారత దేశానికి నియోజకవర్గాల పునర్విభజన వల్ల రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాల గొంతు నొక్కేలా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాజకీయ ప్రాబల్యాన్ని తగ్గించేందుకు బీజేపీ పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ వైఖరి వల్ల కేవలం కొన్ని ప్రాంతాలకే ప్రయోజనం కలుగుతోందని, దేశమంతటా సమానత్వం కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కవిత విమర్శించారు. మహిళల పట్ల కేంద్రం అనుసరిస్తున్న కర్కశ వైఖరి భవిష్యత్తులో దేశాభివృద్ధికి అవరోధంగా మారుతుందని చెప్పారు. చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగాలని కోరుకునే ఏ ప్రభుత్వమైనా ఎటువంటి షరతులు లేకుండా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనల పేరుతో మహిళలను మభ్యపెట్టడం బీజేపీకి పరిపాటిగా మారిందని, గతంలో ఇచ్చిన హామీల పరిస్థితి కూడా ఇలాగే ఉందని ఆమె గుర్తు చేశారు. మహిళా సాధికారత కోసం తెలంగాణ జాగృతి చేస్తున్న కృషిని వివరిస్తూ, భవిష్యత్తులోనూ తమ సంస్థ మహిళల హక్కుల పోరాటంలో అగ్రభాగాన ఉంటుందని కవిత ప్రకటించారు. చట్టసభల్లో మహిళలకు పెద్దపీట వేయడమే తమ లక్ష్యమని, ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలను ఏకం చేస్తామని వెల్లడించారు. కేంద్రం చేస్తున్న మోసాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లి మహిళలను చైతన్యపరుస్తామని చెప్పారు. రాజకీయాలకతీతంగా మహిళలు ఈ వంచనను ఎండగట్టాలని, తమ ఉనికిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికార పక్షం అనుసరిస్తున్న విధానాలు కూడా మహిళా సంక్షేమానికి తూట్లు పొడిచేలా ఉన్నాయని కవిత పరోక్షంగా అసహనం వ్యక్తం చేశారు. అభివృద్ధి పథకాల్లో మహిళల వాటా పెరగడం లేదని, కేవలం ప్రకటనలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన చెందారు. మహిళా రక్షణ, ఉపాధి కల్పన వంటి కీలక అంశాల్లో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం కోసం చేస్తున్న పోరాటం క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి సామాన్య మహిళకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులో ఉన్న లోపాలను సవరించాలని, జనాభా లెక్కలతో సంబంధం లేకుండా వచ్చే ఎన్నికల్లోనే 33 శాతం కోటా అమలు చేయాలని కవిత పట్టుబట్టారు. కాలపరిమితి లేని రిజర్వేషన్లు మహిళలకు ఎటువంటి భద్రతను ఇవ్వలేవని చెప్పారు. రాజకీయ పార్టీలు మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా చూడటం మానుకోవాలని హితవు పలికారు. చట్టసభల్లో మహిళా గళం వినిపించినప్పుడే ప్రజాస్వామ్యం పరిపూర్ణం అవుతుందని, ఆ దిశగా కేంద్రం అడుగులు వేయాలని కోరారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని, హక్కుల కోసం పోరాడే తత్వం ఇక్కడి మహిళల రక్తంలోనే ఉందని కవిత కొనియాడారు. ఢిల్లీ పీఠంపై కూర్చున్న పెద్దలు మహిళల సహనాన్ని పరీక్షించకూడదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మహిళా గర్జన ఎలా ఉంటుందో కేంద్ర ప్రభుత్వానికి చూపిస్తామని చెప్పారు. ప్రతి ఇంటా చర్చ జరగాలని, కేంద్రం చేస్తున్న అన్యాయంపై ప్రతి మహిళా స్పందించాలని కోరారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు నిర్ణయాధికారంలో సరైన స్థానం దక్కకపోవడం దేశ దురదృష్టమని కవిత పేర్కొన్నారు. కేవలం ఎన్నికల స్టంట్లు చేసి మహిళల అభిమానాన్ని పొందలేరని బీజేపీ నేతలు గ్రహించాలని సూచించారు. దేశ భవిష్యత్తు మహిళల చేతుల్లో ఉందని, వారిని తక్కువ అంచనా వేస్తే రాజకీయ పతనం తప్పదని హెచ్చరించారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న నాన్చుడు ధోరణి ఆ పార్టీ నైతికతను ప్రశ్నార్థకం చేస్తోందని విమర్శించారు. నియోజకవర్గాల పెంపుదల అంశాన్ని మహిళా కోటాతో లింక్ చేయడం వల్ల తలెత్తే పరిణామాలను కవిత పూసగుచ్చినట్లు వివరించారు. దీనివల్ల రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాల్సిన సమయంలో ఇటువంటి వివాదస్పద నిబంధనలు చేర్చడం కేంద్రం కుతంత్రమేనని ధ్వజమెత్తారు. తక్షణమే ఎటువంటి అడ్డంకులు లేని బిల్లును తీసుకురావాలని మహిళా లోకం తరపున డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ అనేది ఒక హక్కని, అది ఎవరి భిక్ష కాదని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ ఆడబిడ్డలు ఢిల్లీ పాలకుల వంచనను ఎన్నటికీ క్షమించబోరని చెప్పారు. జాగృతి వేదికగా మహిళా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, హక్కులు సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని ప్రతినబూనారు.

## డీలిమిటేషన్‌పై బండి, కిషన్ రచ్చ రచ్చ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



కేంద్ర మంత్రులు డీలిమిటేషన్ వల్ల ఎలాంటి నష్టం జరగదని పదేపదే చెబుతున్నా, ఆచరణలో దక్షిణాదికి ఎలా న్యాయం జరుగుతుందన్న విషయంలో స్పష్టత ఇవ్వలేకపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గణాంకాలతో సహా వివరిస్తున్న తీరు సామాన్యుల్లో సైతం ఆలోచన రేకెత్తిస్తోంది. 50 శాతం శ్లాబ్ విధానం వల్ల ఉత్తరాదికి ఒరిగే ప్రయోజనం, దక్షిణాదికి జరిగే అన్యాయం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 స్థానాల్లో దక్షిణాది వాటా కేవలం 130 మాత్రమే ఉండగా, మిగిలిన 413 స్థానాలు ఇతర ప్రాంతాలవే ఉన్నాయి. ఈ అంతరాన్ని సరిదిద్దకుండా నేరుగా సీట్లు పెంచుకుంటూ పోతే ఆ వ్యత్యాసం ఊహించని రీతిలో పెరుగుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నియోజకవర్గాల పెరుగుదల లెక్కలను లోతుగా పరిశీలిస్తే దక్షిణాదికి జరిగే అన్యాయం స్పష్టమవుతుంది. తెలంగాణలో ప్రస్తుతం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా, కేంద్రం ప్రతిపాదించిన 50 శాతం శ్లాబ్ ప్రకారం చూస్తే ఆ సంఖ్య 25కు చేరుతుంది. అంటే ఎనిమిది సీట్లు మాత్రమే పెరుగుతాయి. మరోవైపు ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాల్లో ప్రస్తుతమున్న 80 స్థానాలకు అదనంగా 40 సీట్లు తోడై మొత్తం 120కి చేరుకుంటుంది. ఈ లెక్కన తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న 63 సీట్ల వ్యత్యాసం భవిష్యత్తులో 95కు పెరగడం ఖాయం. ఇలా జనాభా ప్రాతిపదికన ప్రతి ఉత్తరాది రాష్ట్రంలో సీట్లు గణనీయంగా పెరిగిపోవడమే కాకుండా, పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం నామమాత్రంగా మారిపోయే ప్రమాదం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన ప్రోరేటా హైబ్రీడ్ విధానం ఈ సంక్షోభానికి ఒక చక్కని పరిష్కారంలా కనిపిస్తోంది. 543 సీట్లను పెంచినప్పుడు మొత్తం ఎంపీల సంఖ్య 816 అవుతుంది. ఈ ప్రక్రియలో అదనంగా వచ్చే 273 స్థానాల్లో సగం అంటే 136 సీట్లను అన్ని రాష్ట్రాలకు జనాభా ప్రకారం పంచవచ్చు. మిగిలిన 136 స్థానాలను కేవలం దక్షిణాది రాష్ట్రాలకే కేటాయించాలన్నది ఆయన ప్రధాన డిమాండ్. దేశ ఆర్థిక ప్రగతికి దక్షిణాది రాష్ట్రాలు అందిస్తున్న తోడ్పాటును, జీఎస్టీ వసూళ్లలో వాటి వాటాను పరిగణనలోకి తీసుకుని ఈ సీట్లను కేటాయించాలి. అప్పుడు మాత్రమే ఉత్తరాది, దక్షిణాది మధ్య ఉన్న ప్రాతినిధ్య వ్యత్యాసాన్ని కొంతవరకైనా తగ్గించడానికి అవకాశం ఉంటుందని రేవంత్ రెడ్డి బలంగా వినిపిస్తున్నారు. ఈ వివాదానికి మూలాలు 1971 నాటి నియోజకవర్గాల విభజనలో ఉన్నాయి. ఆ సమయంలో కేంద్ర ప్రభుత్వం జనాభాను నియంత్రించాలని పిలుపునివ్వగా, దక్షిణాది రాష్ట్రాలు ఆ కార్యక్రమాన్ని క్రమశిక్షణతో తూచా తప్పకుండా అమలు చేశాయి. విద్యావంతులైన ప్రజలు, ప్రభుత్వాల చొరవ వల్ల ఈ ప్రాంతంలో జనాభా పెరుగుదల అదుపులోకి వచ్చింది. దీనికి విరుద్ధంగా ఉత్తరాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను పెద్దగా పట్టించుకోకపోవడంతో అక్కడ జనాభా విపరీతంగా పెరిగిపోయింది. కేంద్రం చెప్పిన మాట విని దేశాభివృద్ధికి సహకరించినందుకు ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా అన్నది రేవంత్ రెడ్డి సంధిస్తున్న సూటి ప్రశ్న. కేంద్ర ప్రభుత్వ విధానాలను పాటించినందుకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సింది పోయి, రాజకీయ ప్రయోజనాల కోసం సీట్ల సంఖ్యను తగ్గించడం అన్యాయమని దక్షిణాది నేతలు భావిస్తున్నారు. కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు చేసినందుకు ఇన్సెంటివ్‌గా 136 సీట్లను కేటాయించాలని కోరడంలో సహేతుకత కనిపిస్తోంది. ఈ ప్రతిపాదనను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం, ఆ దిశగా అడుగులు వేయకుండా ఏకపక్షంగా ముందుకు సాగడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాస్వామ్యంలో జనాభా సంఖ్య ఒక్కటే ప్రాతిపదిక కాకూడదని, ఆయా ప్రాంతాల ప్రగతిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని మేధావులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, జీ కిషన్ రెడ్డి ఈ గంభీరమైన అంశాన్ని కేవలం రాజకీయ కోణంలోనే చూస్తున్నట్లు కనిపిస్తోంది. డీలిమిటేషన్‌ను వ్యతిరేకించడం దేశ వ్యతిరేకమన్నట్లుగా వారి ప్రసంగాలు సాగుతున్నాయి. రేవంత్ రెడ్డి సూచించిన గణాంకాలతో కూడిన పరిష్కార మార్గాన్ని వారు కనీసం ప్రస్తావించడం లేదు. రాష్ట్ర ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమన్నట్లుగా వారి తీరు ఉండటం విస్మయానికి గురిచేస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రజల ఆందోళనలను కేంద్రానికి వివరించాల్సింది పోయి, కేవలం విమర్శలకే పరిమితం కావడం తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే చర్యగానే చూడాలి. నియోజకవర్గాల పునర్విభజన అనేది కేవలం భౌగోళిక మార్పు మాత్రమే కాదు, అది ఒక ప్రాంతం యొక్క రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టం. కేంద్రం అనుసరిస్తున్న 50 శాతం శ్లాబ్ విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాలు కేంద్ర బడ్జెట్ నుంచి వచ్చే నిధుల్లో, జాతీయ విధానాల రూపకల్పనలో తమ ప్రభావాన్ని కోల్పోయే అవకాశం ఉంది. పార్లమెంటులో మెజారిటీ స్థానాలు ఉన్న ప్రాంతానిదే పైచేయి అవుతుంది కాబట్టి, దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గడం వల్ల ఈ ప్రాంత ప్రయోజనాలు భవిష్యత్తులో గాలికి కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రతిపాదనను ఒక ప్రాంతీయ వాదంగా చూడకుండా, సమాఖ్య స్ఫూర్తిని కాపాడే ప్రయత్నంగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ సమగ్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత కల్పించడమే నిజమైన రాజధర్మం. జనాభా నియంత్రణలో ఆదర్శంగా నిలిచిన రాష్ట్రాలకు అదనపు సీట్లు కేటాయించడం వల్ల ఇతర రాష్ట్రాలకు కూడా స్ఫూర్తి కలుగుతుంది. అలా కాకుండా కేవలం సంఖ్యను పెంచుకుంటూ పోతే ప్రగతిశీల రాష్ట్రాలు తమ ఉనికిని కోల్పోవాల్సి వస్తుంది. రేవంత్ రెడ్డి చెప్పిన ప్రోరేటా హైబ్రీడ్ విధానంపై లోతైన అధ్యయనం జరగాలి. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చించి, ఏ ప్రాంతానికీ అన్యాయం జరగకుండా మధ్యేమార్గంగా ఒక నిర్ణయానికి రావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు పక్కన పెట్టి దేశ హితం కోసం ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. కేంద్ర మంత్రులు తమ పద్ధతి మార్చుకుని, దక్షిణాది రాష్ట్రాల ఆవేదనను అర్థం చేసుకోవాలి. 1971 నుంచి జనాభా ప్రాతిపదికన జరుగుతున్న అన్యాయానికి ఈసారైనా ముగింపు పలకాలి. శాస్త్రీయమైన పద్ధతిలో, రేవంత్ రెడ్డి సూచించిన విధంగా ఆర్థిక ప్రగతిని, సామాజిక బాధ్యతను పరిగణనలోకి తీసుకుని నియోజకవర్గాల విభజన చేపడితేనే దేశం సుస్థిరంగా ఉంటుంది. లేని పక్షంలో ఉత్తరాది, దక్షిణాది మధ్య ఏర్పడే ఈ విభజన రేఖ భవిష్యత్తులో దేశ సమైక్యతకే సవాలుగా మారే ప్రమాదం ఉంది.

**దేశ రాజకీయ యవనికపై ప్రస్తుతం నియోజకవర్గాల పునర్విభజన అంశం సెగలు రేపుతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాల ఉనికికే ముప్పు తెచ్చేలా ఉందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ వంటి నేతలు ఈ అంశాన్ని జాతీయ స్థాయిలో చర్చకు పెట్టారు. జనాభా ప్రాతిపదికన సీట్లను పెంచితే అభివృద్ధిలో దూసుకుపోతున్న దక్షిణాది రాష్ట్రాల గొంతు పార్లమెంటులో నొక్కేయడమేనన్నది వారి ప్రధాన వాదన. ప్రోరేటా పద్ధతిలో హైబ్రీడ్ విధానాన్ని అమలు చేయడం ద్వారానే ఈ చిక్కుముడి వీడుతుందని రేవంత్ రెడ్డి సూచిస్తుండగా, క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించి కేంద్ర మంత్రులు బండి సంజయ్, జీ కిషన్ రెడ్డి చేస్తున్న విమర్శలు రాజకీయ దుమారాన్ని పెంచుతున్నాయి.**

# అన్యాయం చేయొద్దు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా చూడాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సుదీర్ఘమైన లేఖ రాశారు. జాతీయ స్థాయిలో ఈ అంశంపై ఒక సమగ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని, అప్పుడే సమాఖ్య స్ఫూర్తి వర్ధిల్లుతుందని ఆయన తన లేఖలో అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రస్తుతం మహిళా రిజర్వేషన్లు, పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను కలిపి ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో ఒక రకమైన అయోమయం నెలకొందని రేవంత్ రెడ్డి విశ్లేషించారు. వీటిని విడివిడిగా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారత విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని, మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అయితే దీని అమలు కోసం పునర్విభజన వరకు వేచి చూడాల్సిన అవసరం లేదని, ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల్లోనే 33 శాతం కోటాను తక్షణమే అమలు చేయవచ్చని ఆయన సూచించారు. ఇది కేవలం చట్టపరమైన ప్రక్రియ మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అనివార్యత అని వెల్లడించారు. గతంలో కూడా నియోజకవర్గాల సంఖ్యను పెంచకుండా కేవలం సరిహద్దులను మాత్రమే సవరిస్తూ డీలిమిటేషన్ ప్రక్రియ నిర్వహించిన చరిత్ర ఉందని గుర్తు చేస్తూ, ఇప్పుడు కూడా అదే పద్ధతిని అనుసరించవచ్చని చెప్పారు. సీట్ల సంఖ్యను పెంచకుండా చేసే పునర్విభజన ప్రక్రియకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. లోక్‌సభ స్థానాల సంఖ్యను ఏకంగా 850కి పెంచాలనే ప్రతిపాదనపై రేవంత్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు చేపడితే దక్షిణాది రాష్ట్రాలు ఘోరంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా కేంద్రం సూచించిన జనాభా నియంత్రణ విధానాలను అత్యంత క్రమశిక్షణతో పాటించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలకు ఇది ఒక శిక్షలా మారుతుందని ఆవేదన చెందారు. గతంలో ఇందిరా గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి




మహోన్నత నాయకులు ఈ సున్నితమైన అంశాన్ని గుర్తించే పునర్విభజనను పాతికేళ్ల పాటు వాయిదా వేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలను రాజకీయంగా బలహీనపరచడం దేశ సమగ్రతకు మంచిది కాదని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాలు విద్య, వైద్యం, మానవ వనరుల అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, అటువంటి రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని పార్లమెంట్‌లో తగ్గించడం అన్యాయమని రేవంత్ రెడ్డి తన లేఖలో వివరించారు. జాతీయ ప్రయోజనాల కోసం జనాభాను నియంత్రిస్తే, ఇప్పుడు అదే కారణంతో రాజకీయ ప్రాధాన్యతను తగ్గించడం ఏ రకమైన న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఈ రకమైన చర్యల వల్ల ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయ బలం పెరిగి, దక్షిణాది రాష్ట్రాలు క్రమంగా తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. ఒక ప్రాంతం ఎదుగుదలను మరో ప్రాంతంపై రుద్దడం వల్ల సమాఖ్య వ్యవస్థలోని సమతుల్యత దెబ్బతింటుందని, ఇది భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు అందే నిధుల పంపిణీలో ఇప్పటికే తీవ్రమైన వివక్ష కొనసాగుతోందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు భారీగా ఆదాయాన్ని సమకూరుస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు తిరిగి వచ్చే నిధులు చాలా తక్కువగా ఉన్నాయని గణాంకాలతో వివరించారు. ఉత్తర్ ప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాలకు భారీగా నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి చెందుతున్న దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూడటం తగదని పేర్కొన్నారు. నిధుల విషయంలో జరుగుతున్న ఈ పక్షపాతానికి తోడు ఇప్పుడు రాజకీయంగా కూడా ప్రాతినిధ్యాన్ని తగ్గించాలని చూడటం దక్షిణాది ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అవుతుందని రేవంత్ రెడ్డి తన లేఖలో ప్రధానమంత్రికి విన్నవించారు. ఈ సమస్యకు పరిష్కారంగా రేవంత్ రెడ్డి ఒక వినూత్నమైన 'హైబ్రిడ్ మోడల్'ను ప్రతిపాదించారు. కొత్తగా పెంచే సీట్లలో సగాన్ని జనాభా ప్రాతిపదికన కేటాయించినా, మిగిలిన సగాన్ని ఆయా రాష్ట్రాల ఆర్థిక భాగస్వామ్యం ఆధారంగా కేటాయించాలని సూచించారు. రాష్ట్రాలు సాధించిన అభివృద్ధిని, దేశ జిడిపికి అవి అందిస్తున్న సహకారాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు. ఇలా చేయడం వల్ల అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు ప్రోత్సాహం లభించడంతో పాటు పార్లమెంట్‌లో సరైన ప్రాతినిధ్యం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం జనాభానే కొలమానంగా తీసుకుంటే అభివృద్ధి చెందిన రాష్ట్రాలు నిర్మాణాత్మకంగా నష్టపోతాయని, అది దేశ పురోగతికి ఆటంకం కలిగిస్తుందని వివరించారు. భారతదేశం వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలంటే అన్ని ప్రాంతాల మధ్య సమానత్వం ఉండాలని రేవంత్ రెడ్డి తన లేఖలో ఉద్ఘాటించారు. దేశ శక్తి భిన్నత్వంలో ఏకత్వంలోనే ఉందని, నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఆ వైవిధ్యాన్ని గౌరవించాలని కోరారు. రాజకీయ లబ్ధి కోసం కాకుండా దేశ సమగ్రత కోసం ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధానికి హితవు పలికారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నేతలతో కేంద్రం చర్చలు జరపాలని, ఏకాభిప్రాయం సాధించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో దేశంలో ఉత్తరాది, దక్షిణాది మధ్య అగాధం పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద చెప్పిన సూక్తులను ఉటంకిస్తూ.. కొత్త ఆలోచనలకు తలుపులు తెరిచినప్పుడే వ్యవస్థలో న్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరికీ భాగస్వామ్యం కల్పించినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకుంటుందని చెప్పారు. రాష్ట్రాల మధ్య పోటీతత్వం అభివృద్ధికి దోహదపడాలి తప్ప, ఒక రాష్ట్రం అభివృద్ధిని మరో రాష్ట్రం రాజకీయంగా అణచివేసేలా ఉండకూడదని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల ఆకాంక్షలను, ఆవేదనను అర్థం చేసుకుని కేంద్రం తన వైఖరిని మార్చుకోవాలని ఆయన తన లేఖ ద్వారా కోరారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మహనీయుడికి దక్కని గౌరవం





**మొదటిపేజీ తరువాయి**

దిగడానికే ఆ విగ్రహం పరిమితమవుతోంది తప్ప, ఆయన ఆశయాలను చదువుకునే అవకాశం లభించడం లేదు. లోపలికి వెళ్లి విగ్రహాన్ని దగ్గరగా చూసే సౌకర్యం కూడా సామాన్యులకు మృగ్యమైంది. ఇంత భారీ విగ్రహాన్ని నిర్మించి, దాని నిర్వహణను గాలికి వదిలేయడం వల్ల అది ఒక ప్రదర్శన వస్తువుగా మారిపోయింది. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ ప్రాజెక్టు, నేడు కేవలం ఒక టూరిజం స్పాట్‌గా మిగిలిపోవడం అంబేద్కర్ అభిమానులను కలిచివేస్తోంది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ 125 అడుగుల విగ్రహం కంటే టాంక్‌బండ్ పక్కన ఉన్న పాత అంబేద్కర్ విగ్రహానికే ప్రాధాన్యతనిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు అధికారిక కార్యక్రమాలను ఆ చిన్న విగ్రహం వద్దే నిర్వహిస్తున్నారు. కొత్తగా నిర్మించిన భారీ విగ్రహం వద్ద ప్రభుత్వ పరమైన హడావుడి కనిపించకపోవడం గమనార్హం. 50 అడుగుల బేస్‌మెంట్ మీద ఆకాశాన్ని తాకుతున్నట్టుగా ఉన్న ఈ మహా విగ్రహం, ప్రభుత్వ రికార్డుల్లోనూ, ప్రోటోకాల్‌ల్లోనూ ఇంకా పూర్తిస్థాయి గుర్తింపు పొందలేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అధికారిక ఉత్సవాలు అక్కడ జరగకపోవడం వల్ల ఈ విగ్రహం ప్రాముఖ్యత తగ్గుముఖం పడుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం విగ్రహాలను వాడుకోవడం మన దేశంలో కొత్తేమీ కాదు. 2023 ఎన్నికలకు ముందు దళిత ఓటు బ్యాంకును ఆకట్టుకోవడానికి ఈ విగ్రహాన్ని ఒక అస్త్రంగా ఉపయోగించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆనాడు అంబేద్కర్ వల్లే తెలంగాణ వచ్చిందని, ఆయన వల్లనే తాను సీఎం అయ్యానని ఉద్వేగభరిత ప్రసంగాలు చేసిన వారు, నేడు ఓటమి తర్వాత అదే బాటలో నడవకపోవడం వారి ద్వంద్వ నీతిని ఎండగడుతోంది. కేవలం రాజకీయ లబ్ధి కోసమే విగ్రహాల నిర్మాణం చేపడతారా అన్న సామాన్యుల ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు. తాము నిర్మించిన విగ్రహాన్ని తామే గౌరవించుకోలేనప్పుడు, ఇతర పార్టీలు గానీ, ప్రజలు గానీ దానిని ఎలా గుర్తిస్తారని మేధావులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ భవన్‌లో చిన్న ఫోటోకు పూలమాల వేయడం కంటే, తాము నిర్మించిన అద్భుత కట్టడం వద్దకు వెళ్లి గౌరవం చాటుకోవడం పార్టీకి మైలేజీ ఇచ్చేది. కానీ పార్టీ ముఖ్య నేతలు ఫామ్‌హౌస్‌లు, ఏసీ గదులకే పరిమితమై, కేవలం సోషల్ మీడియా పోస్టులతో సరిపెట్టుకోవడం వారి పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని సడలిస్తోంది. అంబేద్కర్ అంటే కేవలం ఓట్లు రాల్చే యంత్రం కాదని, ఆయన ఒక సిద్ధాంతమని గుర్తించడంలో నేతలు విఫలమవుతున్నారు. భారీ ఖర్చుతో నిర్మించిన ఈ మెమోరియల్‌కు సరైన గౌరవం లభించకపోవడం ప్రజాధనాన్ని వృధా చేయడమే అవుతుంది. ప్రజల నుంచి వచ్చిన విమర్శల వల్లే చివరి నిమిషంలో విగ్రహం వద్దకు వెళ్లడం అనేది కేవలం నష్ట నివారణ చర్యగా మాత్రమే కనిపిస్తోంది. ప్రస్తుత తరం యువత ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. ఒక మహనీయుడి విగ్రహాన్ని నిర్మించడం గొప్ప కాదు, ఆ విగ్రహం వెనుక ఉన్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ముఖ్యం. సెల్ఫీ పాయింట్‌గా మారిన ఈ విగ్రహం చుట్టూ ఉన్న మ్యూజియం ఎప్పుడు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందో ఎవరికీ తెలియదు. కాంట్రాక్టులు, కమీషన్ల కోసమే ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేపడతారన్న విమర్శలకు బలం చేకూర్చేలా ప్రస్తుత పరిస్థితులు ఉన్నాయి. అటు ప్రభుత్వం, ఇటు ప్రతిపక్షం ఇద్దరూ కూడా అంబేద్కర్ విగ్రహాన్ని ఒక రాజకీయ చదరంగంలో పావుగా వాడుకుంటున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. రాజకీయాలకు అతీతంగా ఆ మహనీయుడికి దక్కాల్సిన గౌరవం దక్కడం లేదు. రాష్ట్ర సచివాలయం ముందు గంభీరంగా కనిపిస్తున్న ఆ విగ్రహం, పాలకుల తీరును చూసి మౌనంగా రోదిస్తున్నట్లుంది. పరిపాలనా కేంద్రానికి ఆయన పేరు పెట్టి, ఆయన విగ్రహాన్ని నిర్మించినంత మాత్రాన సరిపోదు. ఆ విగ్రహం నీడలో సామాన్యుడికి న్యాయం జరిగినప్పుడే ఆ నిర్మాణానికి సార్థకత లభిస్తుంది. అధికారంలో ఉన్నప్పుడు ఆ విగ్రహాన్ని ఆకాశానికెత్తి, అధికారం పోయాక అటువైపు వెళ్లడానికి కూడా మొహం చాటేయడం నాయకత్వ లక్షణం అనిపించుకోదు. అంబేద్కర్ వారసులం అని చెప్పుకునే నేతలు, ఆయన అడుగుజాడల్లో నడవకపోయినా, కనీసం ఆయనకు ఇచ్చే కనీస మర్యాదలోనైనా నిజాయితీ ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. కేవలం విమర్శలు వచ్చినప్పుడు స్పందించడం కాకుండా, మనస్ఫూర్తిగా నివాళులర్పించే సంస్కృతి రావాలి. చూస్తే, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం కేవలం ఒక రాజకీయ ప్రచార సాధనంగా మిగిలిపోకూడదు. అది తెలంగాణ ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి చిహ్నంగా నిలవాలి. నాయకులు తమ వ్యక్తిగత అజెండాలను పక్కన పెట్టి, ఆ మహనీయుడి విగ్రహాన్ని ఒక పవిత్ర స్మృతి చిహ్నంగా గౌరవించాలి. అప్పుడే ఆ విగ్రహం కోసం ఖర్చు చేసిన కోట్ల రూపాయలకు, ఆ విగ్రహం వెనుక ఉన్న మహనీయుడి త్యాగానికి విలువ ఉంటుంది. రాబోయే కాలంలోనైనా ఇటు పాలకులు, అటు ప్రతిపక్ష నేతలు ఆ విగ్రహాన్ని కేవలం పండుగలకు మాత్రమే కాకుండా, నిరంతరం స్ఫూర్తినిచ్చే కేంద్రంగా మలుస్తారని ఆశిద్దాం. అంబేద్కరిజం అనేది గుండెల్లో ఉండాలి తప్ప, కేవలం శిలల్లోనూ, ఫోటోల్లోనూ కాదు.

# అంబేద్కర్ సాక్షిగా రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్,ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి ప్రతినిధి: విశాభారతి:** ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎరైవ్ అలీవ్ 2026 రెండవ రోజున కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టణ ప్రజలు,ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు రోడ్డు భద్రతా ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్,ఎస్పీ రోహిత్ రాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితోపాటు అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్,అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) విద్యాచందన,కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత,మేయర్ మూడ్ గణేష్,ఆర్డిఓ మధు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు,పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ ఎస్పీలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్,అంకిత్,ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను సులభంగా నియంత్రించవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ బాధ్యతగా మెలగాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ తమ భార్యా,పిల్లలను దృష్టిలో పెట్టుకొని ఇంటి నుండి బయటకు రాగానే హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ పెట్టుకోవడంతో పాటు ఇతర ట్రాఫిక్ నియమాలను కూడా కచ్చితంగా పాటించాలని సూచించారు.విధులలో రోడ్లపై పోలీసులు ఉన్నా లేకపోయినా భాద్యతగా రూల్స్ పాటించి భాద్యత గల పౌరులుగా మెలగాలని కోరారు.




# రెడ్ల సపోర్ట్‌తోనే పీసీసీ చీఫ్‌గా మహేష్ గౌడ్

- రెడ్లు, బీసీల మధ్య చిచ్చు పెట్టొద్దని జగ్గారెడ్డి హితవు
- రాజగోపాల్ రెడ్డిని కూడా కేబినెట్‌లోకి తీసుకోవాలి
- ఎమ్మెల్యేగా గెలవాలంటే రూ. 100 కోట్లు ఖర్చవుతోంది
- కోమటిరెడ్డి సరదాగానే తనను పీసీసీ చీఫ్ అన్నారు
- 104 రోజుల తర్వాత గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి సందడి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో అప్పుడప్పుడు కురిసే వర్షంలా జగ్గారెడ్డి వ్యాఖ్యలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. దాదాపు మూడు నెలల విరామం తర్వాత గాంధీ భవన్‌లో అడుగుపెట్టిన ఆయన, తనదైన శైలిలో పార్టీ అంతర్గత పరిణామాలు మరియు సామాజిక సమీకరణాలపై కుండబద్దలు కొట్టారు. ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం వెనుక ఉన్న అసలు వ్యూహాన్ని వివరిస్తూ, రెడ్డి సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు వల్లే ఆయన ఆ పదవిని దక్కించుకోగలిగారని స్పష్టం చేశారు. రాజకీయాల్లో కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని, అందరం కలిసే ముందుకు సాగుతున్నామని ఆయన నొక్కి చెప్పారు. మహేష్ గౌడ్ ఎంపిక విషయంలో తన పాత్రను గుర్తు చేస్తూ, ఆయన పేరును స్వయంగా తానే ప్రతిపాదించినట్లు జగ్గారెడ్డి వెల్లడించారు. బీసీ వర్గానికి చెందిన నేతకు పదవి దక్కడంలో రెడ్డి సామాజిక వర్గం నాయకులు ఎంతో ఉదారంగా వ్యవహరించారని, వారి అండదండలు లేనిదే ఈ మార్పు సాధ్యమయ్యేది కాదని అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో కూడా రెడ్డి, బీసీ సామాజిక వర్గాల వారు అన్నదమ్ముల్లా కలిసి ఉంటారని, అదే స్ఫూర్తితో పార్టీలో కూడా తామంతా పని చేస్తున్నామని వివరించారు. కొందరు కావాలనే సామాజిక విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారి ఆటలు సాగవని హెచ్చరించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, అది కేవలం మాటల ప్రవాహంలో వచ్చిన సందర్భమే తప్ప మరేమీ కాదని జగ్గారెడ్డి సమర్థించారు. వచ్చే పీసీసీ చీఫ్ జగ్గారెడ్డి అంటూ కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ చర్చకు దారితీసినప్పటికీ, పదవుల మార్పు అనేది సహజ ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. మూడు లేదా నాలుగేళ్ల తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో ఎవరూ ఊహించలేరని, ప్రస్తుతం మహేష్ గౌడ్ తన పదవిలో కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ విషయంలో తనపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, ప్రస్తుతం పార్టీ ఐక్యత ముఖ్యం అని తేల్చి చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ మరియు కూర్పుపై కూడా జగ్గారెడ్డి తన మనసులోని మాటను బయటపెట్టారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ కేబినెట్‌లో ఉండటంలో తప్పేమీ లేదని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా చర్చిస్తానని చెప్పారు. వెంకట్ రెడ్డి మంత్రిగా సమర్థవంతంగా పనిచేస్తున్నారని, అదే సమయంలో రాజగోపాల్ రెడ్డికి కూడా మంత్రి పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు ఉండకూడదనే నిబంధనలు రాజకీయ అవసరాల ముందు చిన్నవని, పార్టీ గెలుపు కోసం శ్రమించిన వారికి గుర్తింపు దక్కాల్సిందేనని తన గళాన్ని వినిపించారు. రాజకీయాల్లో పెరిగిపోతున్న ఖర్చు గురించి జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుత రోజుల్లో ధనం లేనిదే రాజకీయం నడవడం లేదని, ఆర్థికంగా బలంగా ఉన్నవారే నాయకులుగా ఎదుగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే ఎన్నికల వ్యయం ఊహించని స్థాయికి చేరిందని, ఒక్కో నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలవాలంటే కనీసం వంద కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని సంచలన నిజాలను బయటపెట్టారు. ఈ ధన ప్రభావం వల్ల నిజాయితీ గల సామాన్య కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. నాయకత్వ మార్పులు మరియు పదవుల కేటాయింపులో పార్టీ అధిష్టానం నిర్ణయాలకు అందరూ కట్టుబడి ఉండాలని జగ్గారెడ్డి సూచించారు. మహేష్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నాయని, బీసీ నాయకత్వాన్ని బలపరచడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ఈ క్రమంలో రెడ్డి సామాజిక వర్గం చేసిన త్యాగాలను, సహకారాన్ని విస్మరించకూడదని విన్నవించారు. పార్టీలోని అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లినప్పుడే రాబోయే ఎన్నికల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధించగలమని ఆయన హితబోధ చేశారు. గాంధీ భవన్ వేదికగా సాగిన ఈ మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాటలు అటు సొంత పార్టీ నేతల్లోనూ, ఇటు ప్రతిపక్షాల్లోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా వంద కోట్ల ఖర్చు వ్యవహారం ప్రత్యర్థులకు ఆయుధంగా మారినప్పటికీ, ఆయన మాత్రం వాస్తవ పరిస్థితులను వివరించానని చెప్తున్నారు. రాజకీయాల్లో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో అందరికీ తెలుసని, తాను కొత్తగా చెప్పేదేమీ లేదని ఆయన కొట్టిపారేశారు. ఈ వ్యాఖ్యలు పార్టీకి ఇబ్బందికరంగా మారుతాయా లేదా అనేది పక్కన పెడితే, జగ్గారెడ్డి తనదైన నిజాయితీని చాటుకున్నారని అభిమానులు భావిస్తున్నారు. కేబినెట్ మార్పుల విషయంలో జగ్గారెడ్డి చేసిన సిఫార్సులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాలుగా మారే అవకాశం ఉంది. కోమటిరెడ్డి సోదరుల విషయంలో ఆయన తీసుకున్న స్టాండ్ భవిష్యత్ రాజకీయ పరిణామాలకు సంకేతంగా కనిపిస్తోంది. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత దక్కాలని, కేవలం సామాజిక సమీకరణాల పేరుతో అర్హులను పక్కన పెట్టకూడదని ఆయన గట్టిగా కోరుతున్నారు. ఈ దిశగా తాను చేసే పోరాటం ఆగదని, కార్యకర్తల గొంతుకగా నిలబడతానని ఆయన స్పష్టం చేశారు. పార్టీలోని సీనియర్ నాయకులు అంతా ఒకే తాటిపై ఉన్నారని, తమ మధ్య ఎటువంటి విభేదాలు లేవని జగ్గారెడ్డి నొక్కి చెప్పారు. మీడియాలో వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని, మహేష్ గౌడ్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా ఇదే స్నేహపూర్వక వాతావరణం కొనసాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇతర నాయకులు కూడా అనవసర వ్యాఖ్యలు చేసి పార్టీ ప్రతిష్టను దెబ్బతీయవద్దని ఈ సందర్భంగా కోరారు. జగ్గారెడ్డి రాకతో గాంధీ భవన్‌లో మళ్లీ సందడి మొదలైంది. ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో విశ్లేషణలకు తావిస్తున్నాయి. పార్టీలోని అంతర్గత విషయాలను బహిరంగంగా మాట్లాడటం ఆయన అలవాటే అయినప్పటికీ, ఈసారి ఆయన చేసిన సామాజిక సమీకరణాల ప్రస్తావన మాత్రం ప్రాధాన్యత సంతరించుకుంది. పీసీసీ చీఫ్ నియామకంలో రెడ్డి సామాజిక వర్గం పాత్రను నొక్కి చెప్పడం ద్వారా, భవిష్యత్ పదవుల కేటాయింపులో తమ వర్గానికి అన్యాయం జరగకూడదనే సంకేతాలను ఆయన అధిష్టానానికి పంపినట్లు స్పష్టమవుతోంది.

**మొదటిపేజీ తరువాయి**

ఏకగ్రీవంగా సమ్రాట్ చౌధరీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. బుధవారం లోక్‌భవన్ వేదికగా ఆయన ప్రమాణ స్వీకారం చేయనుండటంతో రాష్ట్రంలో సమ్రాట్ శకం అధికారికంగా ప్రారంభం కానుంది. ఇది బిహార్ రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేసే పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్ శాసనసభలో ప్రస్తుతం ఎన్డీయే కూటమికి 202 మంది సభ్యుల భారీ బలం ఉంది. ఇందులో 89 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ అతిపెద్ద శక్తిగా అవతరించింది. నీతీశ్ కుమార్ వైదొలిగిన వెంటనే రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోయాయి. పార్టీ ప్రధాన కార్యాలయంలో సమావేశమైన శాసనసభాపక్షం భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్భంగా మరో కీలక నేత విజయ్ సిన్హా.. సమ్రాట్ చౌధరీ పేరును ప్రతిపాదించగా సభ్యులందరూ హర్షధ్వానాల మధ్య ఆమోదం తెలిపారు. దీంతో కేంద్ర నాయకత్వం ఆశీస్సులతో రాష్ట్ర పగ్గాలు కుష్వాహా సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత చేతికి వెళ్లాయి. ఎన్నిక అనంతరం

# బిహార్ నూతన సీఎంగా సామ్రాట్ చౌదరి

సమ్రాట్ చౌధరీ మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. సామాన్య కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి నేడు రాష్ట్ర అత్యున్నత పదవికి ఎదగడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్నప్పటికీ నిజమైన సిద్ధాంత బలం దొరికింది మాత్రం బీజేపీలోనేనని స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ నుంచి తాను పాలనాపరమైన మెలకువలు నేర్చుకున్నానని చెప్పారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సుపరిపాలన అందించడమే తన ప్రథమ ప్రాధాన్యతని వివరించారు. ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా బిహార్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా సమ్రాట్ చౌధరీ తన బాధ్యతపై స్పందిస్తూ పార్టీ అగ్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది కేవలం తనకు దక్కిన హోదా కాదని, కోట్ల మంది బిహార్ ప్రజల కలలను సాకారం చేసే పవిత్రమైన బాధ్యతగా



భావిస్తున్నానని పేర్కొన్నారు. అంకితభావంతో పనిచేస్తూ ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో రాష్ట్ర అభివృద్ధిని కొత్త శిఖరాలకు చేరుస్తానని మాటిచ్చారు. ప్రజల ఆశీస్సులు, సహకారమే తన విజయానికి మూలస్తంభాలని కొనియాడారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటానని ఆయన తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఎంతో ఘనమైనది. ఆయన తండ్రి శకుని చౌధరీ ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేసి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. తల్లి పార్వతీ దేవి కూడా తారాపూర్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించారు. వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సమ్రాట్ సంపాదించుకున్నారు. ప్రస్తుతం 57 ఏళ్ల వయసులో ఉన్న ఆయన ఐదు సార్లు అసెంబ్లీకి పోటీ చేసి మూడు సార్లు విజయం సాధించారు. ఓబీసీ వర్గాల్లో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందడం ఆయనకు కలిసి వచ్చిన ప్రధానాంశం. రాజకీయ జీవితంలో మూడు ప్రధాన పార్టీల్లో పనిచేసిన అనుభవం సమ్రాట్‌కు ఉంది. 1990వ దశకంలో లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ ద్వారా ప్రస్థానం మొదలుపెట్టారు. 1999లో రబ్రీ దేవి మంత్రివర్గంలో అతి పిన్న వయసులో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసి సంచలనం సృష్టించారు. అయితే వయస్సు వివాదాల కారణంగా ఆ సమయంలో పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత 2014లో జేడీయూలో చేరినప్పటికీ అక్కడ ఇమడలేకపోయారు. పార్టీలో తిరుగుబాటు జెండా ఎగురవేసి తనకంటూ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకుని ఆ తర్వాత కాషాయ గూటికి చేరుకున్నారు. 2018లో బీజేపీలో చేరిన తర్వాత ఆయన ఎదుగుదల శరవేగంగా సాగింది. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి సంస్థాగత బలోపేతానికి కృషి చేశారు. 2023లో రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులై కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. గతంలో నీతీశ్ కుమార్ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. హోంశాఖ వంటి కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి తన పరిపాలనా దక్షతను నిరూపించుకున్నారు. 2025 ఎన్నికల తర్వాత కూడా కీలక బాధ్యతలు చేపట్టి రాష్ట్ర రాజకీయాల్లో అనివార్య నేతగా ఎదిగారు. బిహార్ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న సమ్రాట్ ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణపై ఆయన దృష్టి పెట్టాల్సి ఉంది. విద్యా, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోట్లాది మంది ప్రజల ప్రధాన డిమాండ్. నీతీశ్ కుమార్ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడం ఇప్పుడు ఆయన బాధ్యత. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి లబ్ధిదారులకు అందజేయడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన యోచిస్తున్నారు. కుష్వాహా సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని సీఎం చేయడం ద్వారా బీజేపీ సామాజిక సమతుల్యతను పాటించింది. రాష్ట్రంలో బలమైన ఓటు బ్యాంకు కలిగిన ఈ వర్గాన్ని తమవైపు తిప్పుకోవడం ద్వారా రాబోయే ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యం సాధించాలని పార్టీ వ్యూహరచన చేస్తోంది. సమ్రాట్ చౌధరీకి ఉన్న క్షేత్రస్థాయి పరిచయాలు పార్టీకి పెద్ద ఎత్తున లాభించే అవకాశం ఉంది.

# ట్రంప్, మోడీ కీలక చర్చలు





**విశాలభారతి, అంతర్జాతీయం:**

భూగోళాన్ని వణికిస్తున్న యుద్ధ మేఘాల నడుమ భారత్, అమెరికా దేశాధినేతలు జరిపిన తాజా చర్చలు అంతర్జాతీయ వేదికపై పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, నిరంతరం మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ సుమారు నలభై నిమిషాల పాటు ఫోన్ ద్వారా సంభాషించారు. వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత ఇద్దరు అగ్రనేతలు భేటీ కావడం ఇదే ప్రథమం. ప్రపంచ శాంతిని కాపాడే క్రమంలో ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ సంభాషణలో ప్రధానంగా మధ్యప్రాచ్య దేశాల్లో నెలకొన్న అస్థిరత, చమురు సరఫరాకు ఆటంకం కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లోతైన విశ్లేషణ జరిగింది. ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి భద్రతపై ఇద్దరు నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఇంధన అవసరాల్లో సింహభాగాన్ని తీర్చే ఈ సముద్ర మార్గం నిరంతరం తెరిచి ఉండటం, నౌకల రాకపోకలకు ఎలాంటి అవరోధాలు లేకుండా చూడటం ప్రస్తుత తరుణంలో అత్యంత ఆవశ్యకమని వారు అభిప్రాయపడ్డారు. ఇరాన్ తీరానికి సమీపంలో ఉండే ఈ మార్గం ద్వారా జరిగే ఎగుమతులు ఆగిపోతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని మోదీ, ట్రంప్ చర్చించారు. ఈ జలసంధిని సురక్షితంగా ఉంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఇందుకు భారత్ తన వంతు సహకారాన్ని అందిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. కేవలం భద్రతా పరంగానే కాకుండా, అంతర్జాతీయ నియమ నిబంధనలకు కట్టుబడి నౌకాయానాన్ని కొనసాగించాలని ఇద్దరు నేతలు నిర్ణయించారు. ఈ సంభాషణ ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ తన సామాజిక మాధ్యమ ఖాతాలో స్పందిస్తూ అధ్యక్షుడు ట్రంప్ తో జరిగిన చర్చలు అత్యంత ఫలప్రదంగా సాగాయని వెల్లడించారు. వివిధ రంగాల్లో భారత్, అమెరికా మధ్య కొనసాగుతున్న ద్వైపాక్షిక సహకారంలో సాధించిన పురోగతిని తాము సమీక్షించినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇరు దేశాల మధ్య ఉన్నగ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అన్ని రక్షణ, వాణిజ్య రంగాల్లో పటిష్టం చేయడానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. పశ్చిమ ఆసియాలో శాంతిని నెలకొల్పేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని, అదే సమయంలో హర్మూజ్ జలసంధి రక్షణ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ప్రధాని తన పోస్టులో స్పష్టంగా వివరించారు. భారత్ లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ ఈ పరిణామాలపై స్పందిస్తూ ఈ చర్చలు అత్యంత సానుకూల వాతావరణంలో జరిగాయని కొనియాడారు. పశ్చిమాసియాలో సంభవిస్తున్న రాజకీయ మార్పులను అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని మోదీకి సవివరంగా వివరించారని గోర్ మీడియాకు తెలిపారు. వాషింగ్టన్ లో భారత్ తో కలిసి చేపడుతున్న కీలక ప్రాజెక్టుల పురోగతిని కూడా ఇద్దరు నేతలు చర్చించారని ఆయన వెల్లడించారు. మధ్యప్రాచ్య శాంతి ప్రక్రియలో న్యూఢిల్లీని భాగస్వామిని చేయడం వల్ల ఆ ప్రాంతంలో త్వరగా సాధారణ పరిస్థితులు వచ్చే అవకాశం ఉందని అమెరికా భావిస్తోంది. ప్రపంచం గమనిస్తున్న ఈ క్లిష్ట సమయంలో భారత్ వంటి బలమైన ప్రజాస్వామ్య దేశం మద్దతు ఉండటం వాషింగ్టన్ కు ఎంతో ఊరటనిచ్చే అంశం. అమెరికా, ఇరాన్ మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ తాత్కాలికమే అయినప్పటికీ, దానిని శాశ్వత శాంతి ఒప్పందంగా మార్చేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. పాకిస్థాన్ వేదికగా ఇటీవల జరిగిన చర్చలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడంతో రెండో దఫా చర్చల కోసం తీవ్ర కసరత్తు జరుగుతోంది. ఇరాన్ కొన్ని నౌకల రాకపోకలను అడ్డుకుంటోందన్న ఫిర్యాదుల నేపథ్యంలో అమెరికా ఇప్పటికే ఇరాన్ రేవులపై కఠినమైన నిర్బంధ చర్యలు అమలు చేస్తోంది. ఇటువంటి ఉద్రిక్త పరిస్థితుల నడుమ మోదీ, ట్రంప్ మధ్య జరిగిన ఈ సంభాషణకు ప్రపంచ దేశాలన్నీ ప్రాధాన్యత ఇస్తున్నాయి. గత ఫిబ్రవరిలో జరిగిన సంభాషణ తర్వాత మళ్లీ ఇప్పుడు ఇంత సుదీర్ఘంగా చర్చించడం వల్ల ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల్లో ఉన్న చిక్కుముడులు వీడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. రక్షణ రంగంలో భారత్ తో కలిసి పని చేసేందుకు ట్రంప్ యంత్రాంగం అత్యంత ఉత్సాహంగా ఉంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం, ఉమ్మడిగా ఆయుధాల తయారీ చేపట్టడం వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గినప్పుడే అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు స్థిరంగా ఉంటాయని, తద్వారా భారత్ లో ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయవచ్చని ప్రధాని భావిస్తున్నారు. అందుకే ఈ యుద్ధ వాతావరణాన్ని తగ్గించేందుకు అమెరికాతో కలిసి శాంతి దూతగా వ్యవహరించేందుకు భారత్ సిద్ధమవుతోంది. ప్రధాని మోదీకి ఇటు ఇరాన్ తో అటు అమెరికాతో ఉన్న సత్సంబంధాలు ఈ సమస్య పరిష్కారానికి సానుకూల అంశాలుగా మారుతున్నాయి. చర్చల్లో భాగంగా దక్షిణ ఆసియాలో మారుతున్న రాజకీయ పరిణామాలను కూడా ఇద్దరు నేతలు స్పృశించినట్లు తెలుస్తోంది. ఇరుగుపొరుగు దేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో అమెరికా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ట్రంప్ హామీ ఇచ్చారు. ఉగ్రవాద నిర్మూలన విషయంలో భారత్ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలను అమెరికా సమర్థించింది. ఇరు దేశాల మధ్య ఉన్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్ కేర్ రంగాల్లో సహకారం మరింత పెరగాలని వారు ఆకాంక్షించారు. ద్వైపాక్షిక సంబంధాల్లో ఉన్న చిన్నపాటి అవరోధాలను దౌత్యపరంగా పరిష్కరించుకుంటూ ముందడుగు వేయాలని నిర్ణయించారు. ఈ చర్చలు కేవలం రెండు దేశాలకే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్య శక్తులకు స్ఫూర్తినిచ్చేలా సాగాయి. వాణిజ్య రంగంలో కొత్త ఒప్పందాల దిశగా అడుగులు వేయాలని ట్రంప్ సూచించారు. అమెరికా ఉత్పత్తులకు భారత మార్కెట్ లో మరింత వెసులుబాటు కల్పించాలని కోరుతూనే, భారతీయ ఐటీ నిపుణులకు వీసా నిబంధనల్లో సడలింపులపై చర్చించినట్లు సమాచారం. ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే ఇరు దేశాల మధ్య ఉన్న ట్రేడ్ డెఫిసిట్ తగ్గే అవకాశం ఉంది. పరస్పర లబ్ధి చేకూర్చే విధంగా వాణిజ్య వ్యూహాలను రూపొందించాలని మోదీ పేర్కొన్నారు. ఆర్థిక మాంద్యం భయాల నుంచి ప్రపంచాన్ని గట్టెక్కించాలంటే భారత్, అమెరికా వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు త్వరలోనే ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలు భేటీ కావాలని నిర్ణయించారు. ట్రంప్ తన మొదటి దఫా పాలనలో భారత్ తో ఉన్న సాన్నిహిత్యాన్ని ఇప్పుడు కూడా కొనసాగిస్తున్నారు. ప్రధాని మోదీని తన అత్యంత ఆప్త మిత్రుడిగా అభివర్ణించడం ద్వారా భారత్ కు ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన చాటుకున్నారు. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పే క్రమంలో భారత్ ఇచ్చే సలహాలను అమెరికా గౌరవిస్తుందని ఆయన చెప్పారు. ఇరాన్ తో చర్చల పునరుద్ధరణ విషయంలో భారత్ మధ్యవర్తిత్వం వహించే అవకాశం కూడా లేకపోలేదు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మోదీ ఈ చర్చల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. యుద్ధం సంభవిస్తే అక్కడి భారతీయుల తరలింపు ప్రక్రియ ఎంత కష్టమో తెలిసిన ప్రభుత్వం, అటువంటి పరిస్థితి రాకుండా ముందస్తు దౌత్యం సాగిస్తోంది. భవిష్యత్తులో జరగబోయే రెండో దఫా చర్చల వేదిక ఎక్కడ ఉండాలనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే భారత్ ఈ చర్చలకు ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై నియంత్రణ పెరిగితే విదేశీ వాణిజ్యం తీవ్రంగా దెబ్బతింటుందని వ్యాపార వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఈ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న మోదీ, ట్రంప్ సముద్ర మార్గాల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ తర్వాత వచ్చే ఎన్నికల నాటికి భారత్ ను విశ్వగురువుగా నిలబెట్టాలన్న లక్ష్యంతో మోదీ ప్రభుత్వం అంతర్జాతీయ సంబంధాలను పెంచుకుంటోంది. అమెరికా కూడా భారత్ ను ఇండోపసిఫిక్ ప్రాంతంలో అత్యంత నమ్మదగ్గ భాగస్వామిగా గుర్తిస్తోంది.

## అమ్మనబోలులో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి



**మోటకొండూర్, విశాలభారతి:** మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఆది జాంబవ సంఘం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి భూముల్లో స్వాతి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని పిల్లలకు బైకులు ఇవ్వకూడదని, హెల్మెట్ లేకుండా బైకులు నడపడం,కార్లు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేయకూడదని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం రోడ్డు భద్రతపై అందరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆది జాంబవ సంఘం అధ్యక్షులు క్యాసగల్ల మల్లేష్, ఉపాధ్యక్షులు క్యాసగల్ల మహేందర్, ఆంజనేయులు కోశాధికారి పల్లటి అశోక్, కార్యదర్శి క్యాసగల్ల ఆంజనేయులు, ఆది జాంబవ సంఘం మాజీ అధ్యక్షులు క్యాసగల్ల స్వామి కమిటీ మెంబర్స్,సర్పంచ్ మామిడి నరసమ్మ మల్లయ్య, ఉపసర్పంచ్ కోలా కృష్ణ, వార్డు సభ్యులు, ఎం ఆర్ పి ఎఫ్ నాయకులు రమేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మునుగోడు, విశాలభారతి:** గుండ్లూర్ గూడెంలో గ్రామపంచాయతీ పరిధిలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివారిలర్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి సునీత సాంబయ్య ఉప సర్పంచ్ గడగోటి రమణమ్మ రాంబాబు వార్డు సభ్యులు వర్రె శంకరమ్మ సైదులు వర్రె సింహాద్రి జంగిలి నాగరాజు పల్లగొని దుర్గా శ్రీ పంచాయతీ కార్యదర్శి రేణుక తదితరులు పాల్గొన్నారు

## రజక సంఘం తుంగతుర్తి నియోజకవర్గ విస్తృత సమావేశం



**తిరుమలగిరి, విశాలభారతి:** తిరుమలగిరి మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనములో రజక సంఘం తుంగతుర్తి నియోజకవర్గ విస్తృత సమావేశం తిరుమలగిరి మండల అధ్యక్షులు పులిమామిడి సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి తిరుమలగిరి జాజిరెడ్డిగూడెం,నాగారం, శాలిగౌరారం మండలాల రజక సంఘ సభ్యులు హాజరై మాట్లాడుతూ రజకుల సమస్యలపై మరియు రజకుల వెనుకబాటు తనాన్ని పారదూలి రజకుల బలోపేతానికి రజక సంఘ సభ్యులు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.రజకులకు రావాల్సిన హక్కుల గురించి మాట్లాడుతూ త్వరలోనే నియోజకవర్గ స్థాయి రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని, రానున్న రోజులలో జిల్లా రాష్ట్రస్థాయిలో రజక సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోరెల్ల లక్ష్మయ్య, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పులిమామిడి బిక్షం,సోమనసయ్య,వెంకన్న, సురుగురు శ్రీనివాస్, టి శ్రీకాంత్, కె లాలు,కే ఉపేందర్,ఎల్ విజయ్ కుమార్,పోరెల్ల వెంకన్న, మెతుకు వీరేష్,బి వెంకన్న,రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**మరిపెడ, విశాలభారతి:** భారత రాజ్యాంగ రూపకర్త, సామాజిక న్యాయానికి ప్రతీక అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వెంకంపాడు గ్రామపంచాయతీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి జరుపుకుంటారు, ఇది ఆయన సమానత్వం, న్యాయం కోసం చేసిన సేవలను స్మరించుకునే రోజు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పల సోమన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ ప్రజలు, నాయకులు కలిసి ఆయన ఆలోచనలను స్మరించుకున్నారు.సర్పంచ్ ఉప్పల సోమన్న మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో సమానత్వం, విద్య, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో ఐక్యత, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత 135వ అంబేద్కర్ జయంతి



**వాజేడు, విశాలభారతి:** వాజేడు మండల కేంద్రంలో ఘనంగా 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . మహా నేతను గుర్తు చేసుకుంటూ... ఏమైపోయే వాళ్ళం అంబేద్కర్ లేకుంటే అంటూ ఆయన జ్ఞాపకాలు మదిలో తలుచుకుంటూ నివాళులు అర్పించారు. వాజేడు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి శ్రీకాంత్ నాయుడు, ఎస్సై జక్కుల సతీష్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రమ్ బాబు, వాజేడు సర్పంచ్ స్వరూప, గుమ్మడిదొడ్డి సర్పంచ్ భరత్ కుమార్, ఏపిఎం సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసు బాబు, చెన్నం ఎల్లయ్య, కళ్యాణ్ బాబు, ఎస్కే కాజావాలి, షబ్బీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు వెలుగు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ కు ఘనమైన నివాళి



**చౌటుప్పల్, విశాలభారతి:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలను చౌటుప్పల్ మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకాని శివప్రసాద్ పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకాని శివప్రసాద్ గారు మాట్లాడుతూ అతి పెద్ద రాజ్యాంగాన్ని చైర్మన్ గా ఉండి భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలను అతనికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగిందని అంబేద్కర్ యొక్క ఆశయాలను సాధిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ బలహీనవర్గాలు రాజాధికారాన్ని సాధించినప్పుడే అతనికి ఘనమైన నివాళులు అని ప్రతి ఒక్కరు అతను ఇచ్చినటువంటి అవకాశాలను వినియోగించుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో కానుగు వెంకటేశం,డాక్టర్ శ్రీనివాస్,నల్ల గణేష్,గుండెబోయిన వెంకటేష్,గుండెబోయిన వేణు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**నిజామాబాద్, విశాలభారతి:** నిజామాబాద్ జిల్లా వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని మోస్రా లోని ఆర్టీసీ ప్రాంగణం పక్కన గల మురికి కాలువలో ఒక గుర్తు తెలియని మృతదేహం కనుక్కోవడం జరిగిందని వర్ణి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలియచేశారు. మృతుని వయసు సుమారు 50 సంవత్సరాల వరకు ఉంటుందని ఎస్ఐ వివరించారు. మృతి నీ చేతి పైన కృష్ణారెడ్డి టాటు ఉందని ఎస్సై తెలిపారు. కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. మృతిని దహన సంస్కారాలను మోస్రా సర్పంచ్ గుత్ప భూపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్ కొత్తి మిర్కర్ విజయ్, గ్రామపంచాయతీ సిబ్బంది దగ్గరుండి దహన సంస్కారాలను నిర్వహించారు.

## అంబేద్కర్ ఆశయాలను పుణికిపుచ్చుకోవాలి

**అడవిదేవులపల్లి, విశాలభారతి:**

అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలి తహసీల్దార్ రాగ్య నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు స్థానిక యువత ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రాగ్య నాయక్,ఎస్ఐ శేఖర్,ఎంపీడీఓ ఎండి మోసిన్ బిన్ మహమ్మద్, పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాగ్య నాయక్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని,ప్రతి ఒక్కరు చదువుకుని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, సామాజిక న్యాయం వెల్లివిరియడానికి అంబేద్కర్ ఆలోచనా విధానమే మార్గదర్శకమని తెలిపారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా,రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా మలచుకుని సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని,ఆయన యావత్ భారతీయులకు గర్వకారణమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, పేదల అభ్యున్నతికి ఆయన అందించిన మార్గదర్శకాలు ఎంతో విలువైనవని అన్నారు.పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న సామాజిక సమతుల్యత గ్రామ స్థాయి నుండే ప్రారంభం కావాలని,పంచాయతీ పరిధిలో ప్రతి పౌరుడికి సమాన గౌరవం,హక్కులు దక్కేలా చూడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.అనంతరం ఎస్సీ కాలనీ యువత అధికారులను గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ఐ సాయిరాం, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, నాగేశ్వరరావు,కంప్యూటర్ ఆపరేటర్లు ఉమామహేశ్వరరావు,నాగరాజు,స్థానిక యువజన సంఘాల ప్రతినిధులు,కాలనీ పెద్దలు ప్రజలు పెద్ద తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**చౌటుప్పల్, విశాలభారతి:**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను చౌటుప్పల్ పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, అణగారిన వర్గాల పాలిట ఆయన వెన్నంటి ఉండే దేవుడని అన్నారు."అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను నేడు మనమందరం అనుభవిస్తున్నాం. ఆయన చూపిన బాటలో నడుస్తూ, ఆ ఆశయాలను ముందు తరాలకు అందించడమే మనం వారికిచ్చే అసలైన నివాళి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ డి. శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్స్ కొసనం రాకేష్ రెడ్డిపోలేపల్లి లక్ష్మి ముత్తయ్య, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఊదరి యాదయ్య, కొయ్యాడ శేఖర్, దేప రమ్య రాజు,బత్తుల జయమ్మ దాసు, గడ్డం ఇందిర రాజరత్నం, చింతల ఉమామహేశ్వరి సాయిలు,బుడ్డ సురేష్, పిల్లలమర్రి మధుసూదన్, నాయకులు ఉడుగు రమేష్, ఆలే చిరంజీవి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**చౌటుప్పల్, విశాలభారతి:** భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయకోవిదులు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు లింగోజిగూడెం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది.మంగళవారం లింగోజిగూడెం హైవే సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండమీది మల్లేష్, లింగోజిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నె శివారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రగోని నవీన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బోసి హరిబాబు, కార్యదర్శి తీగల రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అనుమాసిపేట లింగస్వామి, మున్సిపల్ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి, ఎర్రగోని లింగస్వామి, శివమహదేవ దేవాలయ చైర్మన్ బండమీది ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, నాయకులు ఊదరి అంజయ్య, బాతరాజు యాదయ్య, బోసి శంకర్, ఊదరి క్రాంతి, ముత్యాలు మహేష్, బాతరాజు రాజశేఖర్, బద్రి సాయిరాం, బాతరాజు యాదగిరి, ముత్యాల సునీల్, ముత్యాల కిరణ్, పిల్ల వెంకటేష్, పిల్ల మల్లేష్, పిల్ల తరుణ్, బండమీది శివ గణేష్, బండమీది సిద్ధు, కొయ్యలగూడెం సంతోష్, బాతరాజు శివ, బండమీది మహేష్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్.బి. ఆర్.అంబేద్కర్ 135వ జయంతి



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం, నీర్మాల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు గ్రామ సర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణినవీన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామంలో అందరికీ పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో వార్డు మెంబర్లు,నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**జనగామ జిల్లా, విశాలభారతి:** దేవరుప్పుల మండలం, సింగరాజుపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గ్రామ సర్పంచ్ కొండ ఊర్మిళ మల్లారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ వేడుకల్లో కార్యదర్శి జె వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ జోగు అనిల్, వార్డు సభ్యులు తాళ్ల పెల్లి వేణు, కొంగరి జ్యోతి రాములు, పాలడుగు మాధవి, అన్నారపు అలివేలు, మేడ రాజు, రాపాక యాదగిరి, మేకపోతుల నరసింహ,వార్డు మెంబర్లు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తహశీల్దార్ అశ్వక్ అహ్మద్. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు,ఎఎస్ఒ మనోజ్, జూనియర్ అసిస్టెంట్స్ నరేందర్,శారద,Gpoలు కృష్ణ, శ్రీధర్, రాములు, వెంకటేష్,యాకయ్య, రాజా,రమేష్, రాఘవరెడ్డి, అజీముద్దీన్,జయశ్రీ,భాగ్యలక్ష్మి, అనూష, రికార్డు అసిస్టెంట్ మంజుల, రాజు,అటెండర్లు యాకయ్య, అక్బర్,రేణుక, చంద్రయ్య, పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి

**ధర్నాకు మద్దతు తెలిపిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా**




**నిజామాబాద్, విశాలభారతి:** ఇందూరు: విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాల్సిందేనని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ చేపట్టిన ధర్నాకు మంగళవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగులు కొత్త డిమాండ్లను ఏమి అడగడం లేదని పాత వాటిని అమలుపరచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రధానంగా విద్యార్హతను బట్టి ప్రమోషన్లు కల్పించాలన్నారు. అలాగే రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకే సంస్థ ఒకే రూల్ ఉండే విధంగా చూడాలన్నారు. పని దినాలను తగ్గించి న్యాయం చేయాలన్నారు. గత ఏడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేస్తున్నా...ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ఉద్యోగులకు మద్దతుగా తన వంతుగా లేఖను అందజేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విద్యుత్ శాఖామంత్రి బట్టి విక్రమార్క కు వచ్చే మూడు రోజుల్లో లేఖను అందజేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ ప్రతినిధులు గంగాధ ర్ రవి షాదుల్లా సతీష్, బిజెపి కార్పొరేటర్లు జగదీష్ కులకర్ణి, మఠం పవన్, కల్పే అర్చనా చిరంజీవి, ఇప్పకాయల సుమిత్ర కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**




**నిజామాబాద్, విశాలభారతి:** రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు కులాలు మతాలు కు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని రాజ్యాంగంలో రాసి ఉందని గుర్తు చేశారు రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భావితరాలకు ఆదర్శప్రాయుడని కొనియాడారు నాటి నేతలు అందించిన ఫలాలను నేడు అనుభవిస్తున్నామని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో మున్సిపల్ చైర్పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి వైస్ చైర్మన్ ఇలియాస్ ఏ సి పి శ్రీనివాస్ తాసిల్దార్ విటల్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ సిఐ వెంకటనారాయణ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

# కొలనుపాకలో అంబేద్కర్ కు ఘన నివాళులు



**ఆలేరు,విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. స్వాతంత్ర భారత నిర్మాణంలో ఆయన పాత్ర అపరమని సమానత్వం న్యాయం స్వేచ్ఛలకు మార్గదర్శకుడిగా నిల్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గడ్డం నాగరాజు, బల్లెపు సంపత్ కుమార్, బంగారయ్య వెంకటేష్, గ్రామ సర్పంచ్ యాకమ్మ మాజీ ఎంపీపీ అశోక్, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, రాఘవపురం మాజీ సర్పంచ్ రాంప్రసాద్, మోత్కూర్ ఐలయ్య, చాడ రాజు, రమేష్ ,మల్లయ్య ,శంకర్ తదితరులు పాల్గొన్నారు

# కోటికి పైగా విలువైన పాన్ మసాలా దొంగతనం భగ్నం

**233 కాటన్‌లు స్వాధీనం .. డ్రైవర్ అరెస్ట్, మరొకరు పరార్**



**ఆలేరు,విశాలభారతి:** ఆలేరు మండల సమీపంలో దొంగతనానికి గురైన కోటి రూపాయలకు పైగా విలువైన పాన్ మసాలా కాటన్‌లను ఆలేరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ యాలాద్రి వివరాలు వెల్లడించారు. ఢిల్లీ సమీపంలోని నోయిడా నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన కంటైనర్ ఈ నెల 8న ప్రయాణం ప్రారంభించి, రెండు రోజుల తర్వాత ఆచూకీ లేకుండా పోయింది. డ్రైవర్ సద్దాం పై అనుమానం వ్యక్తం చేస్తూ ఈ నెల 12న ఫిర్యాదు అందడంతో పోలీసులు విచారణ చేపట్టారు. డ్రైవర్‌ను కాచిగూడలో అదుపులోకి తీసుకుని విచారించగా, హైదరాబాద్‌కు చెందిన సిరాజ్‌తో కలిసి ఆలేరు బైపాస్ సమీపంలో కంటైనర్ నిలిపి, సరుకును డీసీఎంలో మార్చి తరలించినట్టు ఒప్పుకున్నాడు. విచారణలో భాగంగా హైదరాబాద్ చర్లపల్లిలో దాచిన 233 కాటన్‌లను స్వాధీనం చేసుకున్నారు. మరో 66 కాటన్‌లను సిరాజ్ విక్రయించినట్లు వెల్లడైంది. డ్రైవర్ సద్దాంను రిమాండ్‌కు పంపగా, పరారీలో ఉన్న సిరాజ్‌ను త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినయ్ కుమార్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మైనర్‌లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు




**రోడ్డు భద్రతపై కఠిన చర్యలు తప్పవు**

**ఆలేరు, విశాలభారతి:** 18 సంవత్సరాల లోపు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, అలాంటి ఘటనలు వెలుగులోకి వస్తే సంబంధిత తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఆలేరు సీఐ యాదాద్రి స్పష్టం చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి డిస్ట్రిక్ట్ లోని ఆలేరు పట్టణ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్ లేకుండా రోడ్డుమీదికి రావడం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాంటి వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్సై వినయ్ కుమార్, జర్నలిస్టులు ఎర్ర జాన్సన్, కుర్షిత్ పాషా, సిరిగిరి స్వామి, రవికుమార్, సాగర్, శ్రావణ్, ఉపేంద్ర చారి, మహేందర్, మధు, నరేష్, పట్టణ వాసులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు



**మొయినాబాద్ , విశాలభారతి:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది కేవలం జ్ఞానంతో సాధించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అణచివేతలు, చిన్నచూపు ఎదురైనా ప్రపంచ దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి అని కొనియాడారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని, ప్రతి ఒక్కరూ జ్ఞానం కోసం నిరంతరం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. అంబేద్కర్ జీవితం ప్రతి వర్గానికి ఆదర్శమని, ఆయన ఒక కులానికి లేదా వర్గానికి పరిమితి కాకుండా దేశంలోని అందరి కోసం రాజ్యాంగాన్ని అందించిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. బాబాసాహెబ్ ఆశయ సాధనే మన లక్ష్యం అని, సమానత్వపు పొద్దుపొడుపు అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని నినాదాలు చేశారు.

# బాబా సాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు

**ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**




**విశాలభారతి , గోదావరిఖని:**

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రామగుండం నగరంలో త్వరలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐ టి, శాసన సభ వ్యవహారాల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మునిసిపల్ టి జంక్షన్ వద్ద మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతోత్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎ ఎస్ , ఐ పి ఎస్ , గ్రూప్ వన్ , టూ , త్రీ , ఫోర్ లాంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి స్థానిక నిరుపేద అభ్యర్థులు వ్యయ ప్రయాసల కోర్చి ఢిల్లీ,హైద్రాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికుడైన సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు.స్థానిక ఎం ఎల్ ఎ విజ్ఞప్తి మేరకు నాలెడ్జ్ సెంటర్ తో పాటు అనువైన స్థలాన్ని గుర్తించి అంబేద్కర్ కమ్యూనిటి హాల్ కూడా నిర్మిస్తామని ఇందుకు అవసరమైన నిధులు కూడా సమకూరుస్తామని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే బాబా అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలని , మహిళల గౌరవం , ఆత్మాభిమానం ఇనుమడించాలనే అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా తమ ప్రభుత్వ పథకాల రూపకల్పన జరుగుతున్నదని అన్నారు. రామగుండం నగరంలో దళిత వాడలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ రెండేళ్ల కాలంలో 14 కోట్ల రూపాయలు , సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా బ్యాంక్ లింకేజీ కింద మరో 14 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని వెల్లడించారు. ఇంకా ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. పార్టీల కతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేస్తామని అన్నారు. రామగుండం నగర ప్రజలు డైనమిక్ వైబ్రెంట్ అని అభివృద్ధి, సంక్షేమానికి సంబందించి మంచి సూచనలు చేస్తే వాటిని ప్రభుత్వ పరంగా ముందుకు తీసుకెళతామని అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అరుణశ్రీ,రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో పాటు పలువురు కార్పొరేటర్లు , రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , ఎసిపి ఎం . రమేష్ , సి ఐ ఇంద్రసేనా రెడ్డి , సింగరేణి ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్ తో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు , ఉత్సవ కమిటీ ప్రతినిధులు కాంపెల్లి సతీష్ , మైస రాజేష్ , న్యాతరి రాయమల్లు , కొంకటి లక్ష్మణ్ ,పోషం , వివిధ పార్టీల నాయకులు , మెప్మా ఆర్ పి లు , అంగన్ వాడీ కార్యకర్తలు , నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐ.డి.ఎస్‌ను ప్రారంభించిన రాష్ట్ర డిజిపి



**నిజామాబాద్, విశాలభారతి:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గల 44వ జాతీయ రహదారి గల చంద్రాయన్ పల్లి గ్రామం వద్ద వి.ఐ.డి.ఎస్ (వీడియో సంఘటన గుర్తింపు వ్యవస్థ) ను గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి, ఐ.పి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తూచా తప్పకుండా పాటించాలని హెల్మెట్లు తప్పనిసరి ధరించాలని పిల్లలు కూడా హెల్మెట్ ఏర్పాటు చేసి ప్రయాణించాలని జాతీయ రహదారిపై డిఫెన్స్ డ్రైవింగ్ తప్పకుండా పాటించాలని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు సూచనలు పాటిస్తూ ప్రయాణం చేయాలని వాహనానికి వాహనానికి డిస్టెన్స్ ఉంచాలని వాహనం వేగంగా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మనపై ఆధారపడ్డ వారు కి కన్నీరు మిగిల్చ రాదని సీటు బెల్టు తప్పనిసరి ధరించాలని అన్నారు ఈ నిబంధనలు మన వద్ద ఉంచుకోకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. తదుపరి గ్రామ ప్రజలతో అరేవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించినటువంటి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# ఆర్జి 1లో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**విశాలభారతి, గోదావరిఖని:**



డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ.1 యాజమాన్యం ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆర్జీ .1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, ఆర్ జి 1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, యస్.సి, యస్.టి ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోషియేషన్స్ నాయకులు హాజరయి ముందుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి జిఎం కార్యాలయం వరకు కళాకారులు మరియు డిజే తో భారి ర్యాలి నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జియం కార్యలయ ఆవరణలో గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ముఖ్య అతిథులు మరియు యస్.సి, యస్.టి, బిసి సంఘం సభ్యులు, ఉద్యోగ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఆవిష్కరించడము జరిగినది. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభావేదిక వద్ద అంబేద్కర్ ఆశయ సాదన కొరకు వ్యక్తలు ఉపన్యాసాలు చేసారు. ఈ సందర్భంగా బారి కేకును కోసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా వివిధ పాటశాలల విధ్యర్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణి చేసారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సింగరేణి సాంస్కృతిక కళాకారులు మరియు సేవా సభ్యుల నృత్యాలు,గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భమును పురస్కరించుకుని ఆర్జీ .1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ తన జీవిత ఆశయ సాధనలో చిన్నప్పటి నుండి ఎంతో వివక్షకు గురయి ఆంగ్లేయుల పాలనలో ఉన్నత విద్యను అభ్యసించి మన బావి తరాల భవిష్యత్తు కొరకు తిరుగులేని భారత రాజ్యంగాన్ని రచించి ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. భారత దేశంలోని వివిధ మతాలు, వర్గాలు, కుల వ్యవస్థలు చిన్న పెద్ద అనే తార తమ్యం లేకుండా దేశ ప్రజలందరు సమఖ్యంగా, ఐఖ్యతతో ఉండి దేశానికి, రాష్ట్రానికి మరియు సింగరేణి సంస్థకు అదర్శంగా ఉండాలన్నారు. ఎన్నో సంవత్సరములుగా అణగారిన వర్గాలకు అశజ్యోతీగా రాజ్యంగాన్ని వ్రాసి దానిని అమలు చేసిన గొప్ప మహానీయుడని ప్రపంచ దేశాలు వారిని స్ఫూర్తిగా తీసుకొనుచున్నవని తెలిపారు. ఈ సందర్భంగా డా.బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్జీ.1 ఏరియాలోని జి.డి.కే 1\&3 2\&2A, ఓసి 5, OC, 11 ఇంక్లైన్ అన్ని గనులు మరియు డిపార్ట్ మెంట్స్ లలో వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమములో శ్రీ డి. లలిత్ కుమార్ జియం ,ఆర్జి వన్ సేవ సమితి డి. అనిత లలిత్ కుమార్ ప్రెసిడెంట్ ,ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, రంగు శ్రీను బ్రాంచి సెక్రటరీ, ఏ ఐ టి యూ సి (గుర్తింపు యూనియన్), కె. చంద్ర శేఖర్: యస్.ఓ టు జియం, ప్రోగ్రామ్ కన్వీనర్, అసోసియేషన్ సభ్యులు పాల్గోన్నారు.

# మహనీయుల విగ్రహావిష్కరణ మహోత్సవం

**మోటకొండూరు,విశాల భారతి:**

మండలంలోని చందేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జే.బి. రాజు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాలను ఆవిష్కరించి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వక్తలు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మహనీయుల విగ్రహాలను ఒకే చోట ప్రతిష్టించడం గ్రామానికే గర్వకారణమని తెలిపారు. విగ్రహాల ఏర్పాటు మాత్రమే కాకుండా వారు చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. విగ్రహాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా సొంత నిధులతో ముందుకు వచ్చిన పట్నం రాయగిరి కుటుంబ సభ్యులను అతిథులు అభినందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఎపురి యాకన్న, సురేష్ కళా బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విగ్రహాల ఆవిష్కరణ సందర్భంగా "జై భీమ్" నినాదాలతో గ్రామం మార్మోగింది.



# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డా. కవిత రెడ్డి



**నిజామాబాద్, విశాలభారతి:** ఇటీవల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్‌గా నియమితురాలైన డాక్టర్ కవిత రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా కలెక్టర్ కు డాక్టర్ కవితరెడ్డి పూలమొక్క అందజేశారు. వైద్యురాలిగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న తాను ప్రజారోగ్య రంగంలో మరింత సేవ చేయాలనే సంకల్పంతో ఐఐహెచ్ డబ్ల్యూఎఫ్ గవర్నింగ్ చైర్మెన్ గా బాధ్యతలు చేపట్టానని డాక్టర్ కవితరెడ్డి ఈ సందర్భంగా కలెక్టర్ తో చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డాక్టర్ కవితారెడ్డిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సతీష్ రెడ్డి జరా నోరు అదుపులో పెట్టుకో

**వాజేడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు**



**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌరారం సర్వేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సీతక్క పై అనుచిత వాక్యాలు చేసిన రాష్ట్ర మాజీ చైర్మన్ సతీష్ రెడ్డిని నోరు అదుపులో పెట్టుకునే మాట్లాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1987 సీతక్క పదవ తరగతి చదువుతూ ఉద్యమ పోరాటం చేసే రోజుల్లో నీ కుటుంబ సభ్యులు ఆశ్రయం కోసం వచ్చిన ఒక నక్సలైట్ ను నమ్మించి చంపిన నయవంచకులు నీ కుటుంబ సభ్యుల చరిత్ర అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖబర్దార్ బిడ్డ ఆదివాసి బిడ్డ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన అన్నారు ఇకనైనా నీ వక్ర బుద్ధిని మార్చుకుని వ్యక్తి గత కక్ష్యలను సీతక్క పై రుద్దకుండా, ప్రజలను తప్పు దోవ పట్టించకుండా ఇప్పటికీ అయిన అసలు వాస్తవాలు తెలుసుకుని, నువ్వు చేసిన ఆరోపణలు తప్పుడు ఆరోపణలు అని ఒప్పుకుని, సీతక్కకి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా గ్రాడ్యువేషన్తో వేడుక

**నేటి బాలలే రేపటి పౌరులు.. మోగుదాల పావని రమేష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్**



**చౌటుప్పల్ విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని మల్లికార్జున ఒలంపియాడ్ పాఠశాలలో మంగళవారం రోజున గ్రాడ్యువేషన్ డే వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ విచ్చేసి చిన్న పిల్లలకు సర్టిఫికెట్లును అందజేశారు. అనంతరం చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి పౌరులు మరియు చిన్నతరం నుండి విద్యని నిరంతరం అభ్యసించే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అందుకుంటారని తెలిపారు.చిన్నపిల్లలని క్రమశిక్షణ ఉన్నత విలువలతో కూడిన విద్యని అందించడం ద్వారా సమాజంలో ఉన్నత పదవులలో ఉండి సమాజానికి సేవ చేస్తారని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్,ఎంఈఓ గురువారావ్,మల్లికార్జున హై స్కూల్ చైర్మన్ మారపల్లి మల్లారెడ్డి,డైరెక్టర్లు భీమిడి ధరణి,మారెపల్లి తేజస్విని,ప్రిన్సిపాల్ కన్నయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**నిజామాబాద్, విశాలభారతి:** ముబారక్ నగర్ 18 డివిజన్ పరిధిలోని ముబారక్ నగర్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చిరంజీవి 18 డివిజన్ కార్పొరేటర్ రమేష్ రాము ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహానికి/చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.. దేశ చరిత్రలో సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడిగా అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. ఆయన కల్పించిన రాజ్యాంగ ఫలాలు నేడు ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలను కల్పిస్తున్నాయని తెలిపారు. ఆయన ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, కులమతాలకు అతీతంగా సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ అందరివాడే



**మోటకొండూర, విశాలభారతి:** మండల కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్, ఎస్సై అశోక్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సురపంగా శ్రీనివాస్ పాల్గొన్నారు. అంబేద్కర్ కొందరికి మాత్రమే కాకుండా అందరివాడని, ఆయన ఆలోచనలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఇంట్లో భారత రాజ్యాంగం ఉండాలని, దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా ఎదగడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ప్రేరణ అని పేర్కొన్నారు. అనంతరం మోటకొండూర్ స్థానిక ఎస్సై డి అశోక్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ పెట్రోల్ బంకుల్లో నో హెల్మెట్ నో పెట్రోల్ అర్హత లేని పిల్లలను బండ్లు నడపకూడదని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదా కుటుంబాన్ని మరవకూడదని చెబుతూ జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**యాదాద్రి భువనగిరి, విశాల భారతి:** డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మంగళవారం వేడుకలు నిర్వహించారు. భువనగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకా రెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ వాణి, వైస్ చైర్మన్ మంజుల తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత విద్య ద్వారా ముందుకు వెళ్లాలని సూచించారు. యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీ



**విశాలభారతి , గోదావరిఖని:** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గోదావరిఖని లో పర్యటించినారు. ఈ సందర్భంగా స్థానిక రామగుండం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వంశీకృష్ణ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు గోదావరిఖనిలో నూతనంగా నిర్మించే అంబేద్కర్ భవనానికి ఎంపీ ల్యాండ్ నుండి 50 లక్షల రూపాయల నిధులను కేటాయించినందుకు ఎంపీ వంశీకృష్ణకు ధన్యవాదాలు తెలిపిన అంబేద్కర్ సంఘం నాయకులు.పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చేతిలోకి తీసుకోవాలని చూస్తుంది డి లిమిటేషన్ పేరు మీద దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తూ ఉత్తరాది రాష్ట్రాలలో సీట్లను పెంచే కుట్రలకు తెరలేపింది. తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపు విషయంలో అన్యాయం జరుగుతుంది.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రం కోసం మాట్లాడకపోవడం సిగ్గుచేటు.సింగరేణి విశ్రాంతి కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని పలుమార్లు పార్లమెంటులో ప్రస్తావించడం జరిగింది. అన్నారు.రామగుండంలో విమానాశ్రయం తో పాటు ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తాం అని కోల్ ఇండియా మాదిరిగా సింగరేణిలో కూడా కార్మికులకు అన్ని బెనిఫిట్స్ వచ్చేలా చేయాలని కేంద్రాన్ని కోరడం జరిగింది అని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి.అని వంశీకృష్ణ ఎంపీ పెద్దపల్లి పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ కృషి మరవలేం



**విశాలభారతి, గోదావరిఖని:** అణగారిన వర్గాల కోసం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చేసిన కృషి మరవలేమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేమని అన్నారు. దూరదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, సీసీ హరీష్ పాల్గొన్నారు.

# అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ




**విశాలభారతి , గోదావరిఖని:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీ జంక్షన్ చౌరస్తా వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు \& వాణిజ్యశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, రామగుండం మున్సిపల్ మేయర్ మహంకాళి స్వామి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు కొనసాగుతున్న 'అరైవ్ \& అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాలులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కోసం రహదారులను నిర్మించినప్పటికీ, వాటిని వినియోగించే వారు క్రమశిక్షణతో, అవగాహనతో వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, మహిళలు, ఆటో డ్రైవర్లు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. "నేను భారతదేశ పౌరుడిగా మోటారు వాహన చట్టంలోని అన్ని నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు అవగాహన కల్పిస్తూ, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తూ, ప్రమాదాలు జరగకుండా బాధ్యతగా వ్యవహరిస్తాను" అని ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు రమేష్, అనూష, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ



**మరిపెడ, విశాలభారతి:** మరిపెడ మండలం ఆనేపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వీరభద్ర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, గ్రామ ప్రజలతో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని ఆయన సూచించారు.అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని ఎస్సై వీరభద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుమతి, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర సమన్వయకర్త రమేష్ నాయక్, బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగన్న, గ్రామ అంబేద్కర్ యూత్ యువకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సిఐఎస్ఎఫ్ అధికారి అరెస్ట్

**పేరుతో 67 మహిళలను మోసం చేసిన బాలకృష్ణ కబళం**




**రాజేంద్రనగర్, విశాలభారతి :** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సంచలన ఘటన వెలుగులోకి వచ్చింది. మిలటరీ తరహా యూనిఫాం ధరించి సీఐఎస్ఎఫ్ అధికారిగా నటిస్తూ ఎయిర్‌పోర్ట్‌లో సంచరిస్తున్న ఒక నకిలీ వ్యక్తిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అతని ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో సిబ్బంది విచారణ చేపట్టగా, అతను అసలు సీఐఎస్ఎఫ్ అధికారి కాదని తేలింది. వివరాల్లోకి వెళితే, శ్రీకాకుళం జిల్లాకు చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి తాను సీఐఎస్ఎఫ్ అధికారిగా పనిచేస్తున్నానని నమ్మిస్తూ ఖరీదైన యూనిఫాం, నకిలీ ఐడీ కార్డులను తయారు చేసుకుని మోసాలకు పాల్పడుతున్నాడు. ఇదే యూనిఫాంలో ఎయిర్‌పోర్ట్‌లో హల్‌చల్ చేస్తూ అధికారుల కంటపడ్డాడు. అరెస్టు అనంతరం అతని నేర చరిత్రను పరిశీలించిన పోలీసులకు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో పోలీస్ యూనిఫాం ఫోటోలు పెట్టి యువతులను ఆకర్షించి, పెళ్లి పేరుతో మోసం చేయడం అతని పద్ధతిగా తెలిసింది. ప్రాథమిక విచారణలో ఇప్పటి వరకు సుమారు 67 మంది మహిళలను మోసం చేసినట్లు వెల్లడైంది. అమాయక మహిళలను నమ్మించి వారి నుంచి భారీగా నగదు, నగలు వసూలు చేసి పరారవడం అతని ప్రత్యేకతగా పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద ఉన్న నకిలీ యూనిఫాం, ఐడీ కార్డులు మరియు ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఆన్‌లైన్ మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులమని చెప్పుకునే వారి వివరాలను కచ్చితంగా ధృవీకరించుకోవాలని ప్రజలకు పోలీసులు సూచించారు.

# అంబేద్కర్ విగ్రహం పెట్టినందుకు అవమానిస్తావా?

- **చందాలు వసూలు చేసి విగ్రహం పెట్టేందుకు కృషి చేసింది నేను కాదా**
- **ఓ సాధారణ జర్నలిస్టుగా నిన్ను అందలం ఎక్కించింది నేను కాదా**
- **విగ్రహం పెట్టి నా పేరు కూడా ప్రస్తావించకుండా అవమానించారు**

**అశ్వాపురం, విశాలభారతి:**





అశ్వాపురం మండల ప్రజలకు ముందుగా కొడారి వెంకటేశ్వర్లు అయిన నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అంబేద్కర్ విగ్రహం పెట్టిన విషయంలో నేను చేసినది...మండలంలోని కొందరు ప్రజలకు తెలియనిది వివరించదలచుకున్నాను. ఈరోజు మండల కేంద్రంలో జరిగినటువంటి అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఓ అగ్రకుల రాజకీయ పార్టీ నాయకుడితో కలిసి నాతో కలసి విగ్రహం పెట్టేందుకు కలిసి పనిచేసిన వ్యక్తి అశ్వాపురం ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహ ప్రారంభ సన్నాహక కార్యక్రమానికి ప్రధాన బాధితుడుగా వ్యవహరించాడు. ఈ క్రమంలో అంబేద్కర్ సాక్షిగా నన్ను తీవ్రంగా అవమానించేలా వ్యవహరించాడు. అది ఎలాగంటే నా మనసులోని వేదనను స్పష్టంగా వివరిస్తాను. 2016వ సంవత్సరంలో గద్దల నాగేశ్వరరావు అనే వ్యక్తి తెలంగాణ మాదిగ జేఏసీ ఉద్యమం ద్వారా అశ్వాపురం మండలానికి పరిచయమయ్యాడు. ఆ సమయంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతోంది. ఎమ్మార్పీఎస్ కు గద్దల భాస్కర్ అనే వ్యక్తి నాయకత్వ బాధ్యతలు చేపడుతున్న సమయం అది. ఆ సమయంలో వారిద్దరి మధ్య కొన్ని అభిప్రాయ బేధాలు రావడంతో ఎవరి ఉద్యమాన్ని వారే కొనసాగించుకుంటున్నారు. అప్పటికే నేను విలేకరిగా 13 సంవత్సరాలుగా కొనసాగుతూ మండల ప్రజలకు అత్యంత సన్నిహితంతో పాటు ముఖపరిచయం ఉన్న వ్యక్తిగా ఉన్నాను. ఈ సమయంలో నాగేశ్వరరావు నా దగ్గరికి వచ్చి నేను టీఎంజేఏసీ ఉద్యమంలో పనిచేస్తున్నాను. నీ సహకారం నాకు కావాలని కోరాడు. చిన్ననాటి నుండే ఇద్దరం ఒకే ఊరి వారం కావడం, కావలసినంత సన్నిహిత్యం కూడా ఉండడంతో అతని ఉద్యమానికి, ఎదుగుదలకు చేదోడువాదోడుగా పనిచేసేందుకు సహకరిస్తానని చెప్పాను. ఉద్యమం కొనసాగుతుంది. ఇతర ఉద్యమ నాయకులతో ఇతను పోటీ పడలేకపోతున్నాడు. ఈ సమయంలో అసలు గద్దల నాగేశ్వరరావు అంటే ఎవరు? మండలానికే కాదు. ఇతర ప్రాంతాలకు కూడా తెలవాలంటే అతడు చేస్తున్న ఉద్యమంకు సంబంధించి పత్రికల్లో వచ్చేందుకు సహకరించేలా చేయాలని కోరడంతో నేను నా సహచర పాత్రికేయులైన వారికి ఇతని పరిచయం చేసి ఇతని పేరును ఏదో ఒక సందర్భంలో పత్రికల్లో రాస్తూ టీఎంజేఏసీ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు నా సంపూర్ణ సహకారాన్ని అందించాను. అయితే సమాజంలో అనతి కాలంలోనే గుర్తింపు తెచ్చుకునేందుకు ఉద్యమంతో పాటు ఏదో ఒక మంచి కార్యక్రమం చేస్తే మంచి పేరు, ప్రఖ్యాతలతో పాటు సమాజంలో గౌరవం కూడా ఉంటుందని అటువంటి కార్యక్రమం కూడా చేపడదామని నేను సలహా ఇచ్చాను. అంతకు ముందు నుండే అశ్వాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలని కుతూహలం నాలో బలంగా ఉండేది. వెరసి ఈ కార్యక్రమాన్ని మనిద్దరం కలిసి చేపడతాం మంచి కార్యక్రమం అవుతుందని, మండల ప్రజల్లో కూడా మన పట్ల మంచి అభిప్రాయం దృక్పథం ఏర్పడుతుందని సలహా ఇచ్చాను. ఆ సలహాతోటే విగ్రహ ఏర్పాటుకు పూనుకున్నాము.

**అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పూర్తిస్థాయిలో సహకరించిన ఓ పోలీస్ ఆఫీసర్ :**

ఇక అంబేద్కర్ విగ్రహం కచ్చితంగా పెట్టాల్సిందే అని నిర్ణయం తీసుకొని ఇద్దరం కలిసి మండల కేంద్రంలో ఉన్న కొంతమంది దాతలు వద్దకు వెళ్లి అంబేద్కర్ విగ్రహం పెట్టాలనే మనసులోని మాటలు వాళ్లకు వివరించి విగ్రహ ఏర్పాటుకు మీ సహాయ సహకారాలు అందించాలని కోరాము. ఓ పక్కన అశ్వాపురం మండల కేంద్రంలో పనిచేస్తున్న పోలీసు ఆఫీసర్ మాకు అనేక సలహాలు సూచనలు ఇస్తూ విగ్రహాన్ని పెట్టేందుకు కావలసిన అనుమతులు ఆయనే స్వతహాగా వెనకుండి తీసుకొస్తూ ప్రతి అడుగు ఎలా వేయాలనేది వివరించేవారు. ఆయన సలహాలు మేరకు నేను నాకు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి అంబేద్కర్ యొక్క ప్రాముఖ్యత, విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను వివరించి వారి ఇష్ట పూర్తిగా చందాలు స్వీకరించాం. అలా స్వీకరించిన ప్రతి పైసా అతని వద్ద ఉంచి విగ్రహ ఏర్పాటుకు ఆ వచ్చిన మొత్తాన్ని ఖర్చు చేయాలని నిబంధన పెట్టుకున్నాము. ఏ రోజు ఒక్క పైసా కూడా నా జేబులో పెట్టుకొని ఉన్న దాఖలాలు లేవు. ఆ వసూలు చేసిన మొత్తాన్ని ఆయనకు ఇస్తే ఆయన వ్యక్తిగత అవసరాలకు వాడుకొని విగ్రహ ఏర్పాటు కొంత జాప్యాన్ని ప్రదర్శించాడు. ఈ క్రమంలో నేను చందా అడిగిన వారు, నాకు ఇచ్చినవారు కాలయాపన జరగడంతో ఎప్పుడు పెడతారు అంబేద్కర్ విగ్రహాన్ని చందాలు తీసుకున్నారు కదా ఎందుకు లేట్ చేస్తున్నారని ప్రశ్నించడం మొదలుపెట్టడంతో నేను ఇదే విషయాన్ని ఇతని వద్ద ప్రస్తావించి కచ్చితంగా పలానా తేదీ వరకు విగ్రహాన్ని పెట్టాల్సిందే సొసైటీలో తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. ఇది సరైన పద్ధతి కాదు. నువ్వేం చేస్తావో నాకు తెలియదు విగ్రహం తీసుకురా ముందు అని గట్టిగా వారించాను. దీంతో బారాజల కర్మాగారంలో పనిచేస్తున్న ఓ సైంటిఫిక్ ఆఫీసర్ వద్ద కొంత మొత్తాన్ని అప్పుగా తీసుకొని మొత్తం మీద అంబేద్కర్ విగ్రహాన్ని ఇద్దరం కలిసి బస్టాండ్ ఎదురుగుండ 06.04.2017న ద్విగ్గిజయంగా నాటి, నేటి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెడమర్తి రవి చేతులమీదుగా వైభవంగా ఆవిష్కరింపజేశాము. అప్పుడు ఈ అగ్రకుల నాయకుడు మచ్చుకైనా కనపడలేదు.

**ఏర్పడ్డ ఆటంకాలు**

2016 సంవత్సరంలో అంబేద్కర్ విగ్రహం నెలకొల్పాలనే కార్యసాధన తో ఇద్దరం కలిసి పనిచేస్తున్న తరుణంలో, ఎమ్మార్పీఎస్ నాయకుడైన గద్దల భాస్కర్, మాల మహానాడు నాయకుడైన కాలవ సంసోన్ కొంతమంది ఇతరులతో కలిసి మేము కూడా మండలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాము. వారికి చందాలు ఇవ్వకండి. మేము ఆది నుంచి ఈ మండలంలో ఉన్నవాళ్లము. వారు విగ్రహం పెడితే మాకు చెడ్డ పేరు వస్తుందని ప్రచారం చేస్తూ మేము ఎంతోకాలంగా కుల సంఘాలలో పనిచేస్తున్నాము. మేమే విగ్రహాన్ని పెడతామంటూ మాకు పోటీగా మండల ప్రముఖులను కలుస్తూ వారి వద్ద చందాలు వసూలు చేశారు. వసూలు చేసిన చందాలను ఇద్దరు కలిసి పంచుకొని అసలు విగ్రహమే పెట్టలేదన్న విషయం చందా ఇచ్చిన ప్రతి ఒక్కరికి తెలుసు. ఇదిలా ఉంటే ఒకానొక దశలో బారాజల కర్మాగార ఆసుపత్రిలో వైద్య వృత్తిలో కొనసాగుతున్న ఓ వైద్యుడు వద్దకు మేము స్వయానా వెళ్లి అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలనుకుంటున్నాము. మీ సహాయ సహకారాలు మాకు కావాలి విగ్రహాన్ని విరాళంగా ఇస్తే దానికి మీరు ఎవరి పేరు చెప్తే వారి పేరు నామకరణం చేస్తామని నచ్చజెప్పితే ఆయన విగ్రహం ఇచ్చేందుకు సుంకుత వ్యక్తం చేశాడు. ఫలానా సమయం కు వచ్చినను కలవండి అందుకు అవసరమైన నగదును సమకూరుస్తానని మాట కూడా ఇచ్చాడు. మరి ఆరోజు మాకు వ్యతిరేకంగా విగ్రహం పెడతామని చందాలు వసూళ్లకు పాల్పడుతున్న వారు ఓ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడితో కలసి సదరు డాక్టర్ వద్దకు వెళ్లి కొడాలి వెంకటేశ్వర్లు, గద్దల నాగేశ్వరరావు వచ్చారు. వారికి విగ్రహాన్ని ఇవ్వద్దంటూ చెప్పిన వ్యక్తుల్లో ఒకరు ఈరోజు ప్రధాన సెంటర్లో విగ్రహావిష్కరణకు ప్రత్యేక వ్యక్తిగా ఉంటాడు. మరి ఆరోజు అంత కష్టపడి విగ్రహం పెట్టేందుకు శ్రమించిన నేను విగ్రహం ఏర్పాటు జరుగుతుంటే గుంపులో గోవిందం లాగా రోడ్డుపై నిలబడి ఉన్నా కనీసం పేరు కూడా పిలవరా....? అంటే నన్ను అవమానించినట్టా, గౌరవించినట్టా ఇది మండల ముందు ఉంచుతున్న ఓ అంశం.

**ఆరోజు రోడ్డుపై విగ్రహం పెడదామంటే ఈరోజు ముందు ఉండి నడిపించిన అగ్ర నాయకుడి అన్న అడ్డుకోలేదా...?**

అంబేద్కర్ విగ్రహాన్ని తొలుత ఇప్పుడు నెలకొల్పిన ప్రధాన సెంటర్లోనే ఓ మూలకు ఆవిష్కరించేందుకు పూనుకున్నాము. మరి ఆ సమయంలో అక్కడ ఉన్న ఓ కాంప్లెక్స్ కు చెందిన యజమాని అడ్డుకోలేదా...? అప్పుడు అడ్డుకున్న వ్యక్తికి ఇప్పుడు నువ్వు నాయకుడిగా వ్యవహరిస్తున్న వ్యక్తి సహకరించలేదా...? ఇవన్నీ వాస్తవాలు కాదా. ఆరోజు అంబేద్కర్ విగ్రహం పెట్టేందుకు... ఈరోజు ప్రధాన సెంటర్లో విగ్రహం ఆవిష్కరించేందుకు వచ్చిన వ్యక్తుల్లో ఎవరైనా సహకరించిన వ్యక్తి ఒకరైన ఉన్నారా..? అంటే నీకు నచ్చితే ఎవరినైనా పిలుస్తావు. నచ్చకపోతే విగ్రహం పెట్టినవారినే విస్మరిస్తావు. ఇదేం నీతి... నిజాయితీ, నిబద్ధతకు ఓ కొలమానం ఉండదా..? అడ్డదారులు తొక్కి పక్కోడి కష్టాన్ని కూడా మన కష్టంగా చెప్పుకునే దౌర్భాగ్యపు స్థితిలోకి నేనెప్పుడూ వెళ్ళను. ఎవరు ఒప్పుకున్న ఒప్పుకోకపోయినా అంబేద్కర్ విగ్రహాన్ని అశ్వాపురం ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లే దారిలో నెలకొల్పింది, సంకల్పించింది, కృషి చేసింది నేనే అని చెప్పేందుకు గర్వపడుతున్నాను. ఈరోజు అంతమందిలో నన్ను అవమానించినంత మాత్రాన నేనేమీ కృంగిపోను. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే మన ఎదుగుదలకు, మనం పేరు సంపాదించుకునేందుకు ఉపయోగపడే వ్యక్తులను ఎప్పటికీ మర్చిపోవద్దు. అలా వ్యవహరించామంటే పొత్తిళ్లలో పెట్టుకొని సనుబాలిచ్చి లాలించి పెంచిన అమ్మకు ద్రోహం చేసిన దానికంటే చాలా ఎక్కువ.

**నీకు లక్ష రూపాయలు అప్పు ఇప్పించడమే నేను చేసిన తప్పా :**

ఇవ్వాల నన్ను అశ్వాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పిలవకపోవడానికి ప్రధాన కారణం అమ్మగారి పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద నీకు నేను లక్ష రూపాయలు అప్పు ఇప్పియ్యడమేగా కారణం అన్న విషయం నాకు తెలుసు. అప్పు ఇప్పించిన డబ్బులు సమయానికి ఇవ్వమనడం నేను చేసిన తప్పా. ఆపదలో ఆదుకోవడం నేను చేసిన నేరమా. ఇదేనా నీ దగ్గర ఉన్న సంస్కారం. ఆరోజు ఓ బిపిఎల్ ఉద్యోగిగా అశ్వాపురంలోకి నువ్వు ప్రవేశించినప్పుడు ఈరోజు నువ్వు అందలం ఎక్కించిన వారందరూ నీ చుట్టూ ఉన్నారా. ఆరోజు నేను కాదా నీ మంచి, చెడులకు, నీ ఎదుగుదలకు, నీ పేరు ప్రాచుర్యానికి రావడానికి కారణం. నేను కాదాని నీ గుండెల మీద చేయి వేసుకొని చెప్పు. నువ్వు అగ్రకుల నాయకులతో కలిసి చేసిన అవమానం నేనెప్పటికీ మర్చిపోను. ఎవరేం చేస్తున్నారనేది మండల ప్రజలు గమనిస్తూనే ఉంటారు. ఎవరి గొప్పలు వారు ప్రదర్శించుకోవాల్సిన అవసరం లేదు.

# మద్యం సేవించి టెర్రస్‌పై నుంచి జారి పడి యువకుడు మృతి

**రాజేంద్రనగర్, విశాలభారతి :**

నార్సింగి పోలీస్ స్టేషన్‌లో శ్రీ రామ్‌సురత్ (తండ్రి: రఘురాజ్, వయసు: 30 సంవత్సరాలు, వృత్తి: పెయింటర్, నివాసం: ఖానాపూర్ గ్రామం, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా; స్వస్థలం: ఫతేహ్‌పూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్) గారు ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో ఆయన తెలిపిన ప్రకారం, గత రెండు నెలలుగా ఖానాపూర్ గ్రామంలోని ప్రెస్టీజ్ క్లేర్‌మోంట్‌లో పెయింటర్‌గా పనిచేస్తున్నారు. సుమారు 15 రోజుల క్రితం ఆయన తమ్ముడు గౌతమ్ కుమార్ (21 సంవత్సరాలు) హైదరాబాద్‌కు వచ్చి అదే ప్రదేశంలో పెయింటర్‌గా పని చేయడం ప్రారంభించాడు. మృతుడు ఖానాపూర్ గ్రామంలో ఇద్దరు స్నేహితులతో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. 13.04.2026 రాత్రి సుమారు 23:00 గంటల సమయంలో గౌతమ్ కుమార్ మద్యం సేవించి భవనం టెర్రస్‌పై నిద్రపోయాడు. 14.04.2026 అర్ధరాత్రి సుమారు 00:30 గంటల సమయంలో వర్షం పడటం ప్రారంభమైనప్పుడు, అతను గదికి తిరిగి రాకపోవడంతో అతని స్నేహితులు చూసేందుకు వెళ్లారు. ఆ సమయంలో పెద్ద శబ్దం వినిపించడంతో, తరువాత అతను టెర్రస్ నుండి కింద పడిపోయినట్లు గుర్తించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న వ్యక్తుల సమాచారం మేరకు, అతను కింద రక్తస్రావ గాయాలతో పడి ఉన్నట్లు గమనించారు. వెంటనే ఫిర్యాదుదారునికి సమాచారం అందించగా, గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు తరలించగా, అక్కడ విధుల్లో ఉన్న వైద్యులు అతను ఇప్పటికే మరణించినట్లు ప్రకటించారు. మృతుడు మద్యం సేవించిన అనంతరం వర్షం కారణంగా టెర్రస్‌పై జారి కిందపడిపోయి ప్రమాదవశాత్తు మరణించి ఉండవచ్చని ఫిర్యాదుదారు తెలిపారు. ఈ ఘటనపై ఎటువంటి అనుమానం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సంబంధంగా నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అంత్యక్రియల కోసం అప్పగించారు.

# సురంగల్ గ్రామంలో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమం

- **అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శ్రీముఖి**
- **13/14 వార్డ్ కౌన్సిలర్ గడ్డం లక్ష్మి వెంకటరెడ్డి, కరోల్ల శ్రీధర్**

**మొయినాబాద్, విశాలభారతి:**

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి వాహనదారుడు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శ్రీముఖి అన్నారు.మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు గడ్డం లక్ష్మి వెంకట్రెడ్డి, కర్రోల్ల శ్రీధర్‌లతో కలిసి రోడ్డు భద్రతా నియమాలపై కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా శ్రీముఖి మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ సంకేతాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకూడదని హెచ్చరించారు. అదే విధంగా, వేగ పరిమితులను పాటించడం, నివాస మరియు పాఠశాల ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందు వెళ్తున్న వాహనానికి సరైన దూరం పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించరాదని పేర్కొన్నారు. యువత అతివేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురై విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలని యువతకు సూచించారు. రాత్రి వేళల్లో వాహనం నడిపేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈఈ అజయ్ కుమార్, ఎస్ఐ వెంకన్న, ట్రాన్స్కో ఏఈ కర్రోల్ల సత్యం, ఆర్ అండ్ బి ఏఈఈ సందీప్, గణ్వాడి టీచర్ అరుణ, సీనియర్ నాయకులు గడ్డం వెంకట్రెడ్డి, అవుసుల భాస్కరాచారి, కొత్తపల్లి విక్రం రెడ్డి, ఎట్టయ్య గౌడ్, అశోక్ గౌడ్, ఎండీ మహబూబ్, ఎండీ షఫీ, ఎండీ అమీర్, ఆర్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** సామాజిక న్యాయానికి మార్గదర్శకుడు బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని వారు పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనలో అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు సంకల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ని ఆదర్శంగా తీసుకొని యువత అభివృద్ధి చెందాలి



**మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు**

**కాప్రా, విశాలభారతి:** కాప్రా సర్కిల్లో ని సాయి నగర్,పద్మశాలి టౌన్ షిప్ ల్లో అంబేద్కర్ పుట్టినరోజు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త రామారావు మాట్లాడుతూ నేటి యువత అంబేత్కర్ ని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలని కోరారు.భారత రాజ్యాంగం నిర్మాత బాబాసాహెబ్ అంబేత్కర్ సేవలు చిరస్మరణీయం అని రామారావు కొనియాడారు.ఇప్పుడు బి.సి,ఎస్.సి,ఎస్.టి రిజర్వేషన్లు పొందుతున్నామంటే అంబేత్కర్ పుణ్యమే అని రామారావు వివరించారు.దళిత, బీద,బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన ఆశా జ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేత్కర్ భారతీయ ప్రజలకు చేసిన సేవలు బావితరనికి తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి బాధ్యత గా గుర్తుంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల్లా కోశాధికారి బర్ల భిక్షపతి ముదిరాజ్ కోరారు. ఈకార్యక్రమంలో నవీన్ గౌడ్ భిక్షపతి ముదిరాజ్ అంబేత్కర్ సంఘం అధ్యక్షుడు జోగరావు,సాయి నగర్ కాలనీ అధ్యక్షుడు రాజు,గజేందర్,శ్రీదేవి పలువురు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శం




**కాప్రా, విశాలభారతి:** బాబా సాహెబ్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. లండన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ లండన్‌లో ఉన్న సమయంలో ఎంతో ముఖ్యమైన పనులు చేశారు. ఆయన జీవితం లో లండన్ ఒక కీలకమైన దశగా చెప్పవచ్చన్నారు. అలాగే బ్రిటిష్ పాలన విధానాలు, చట్టాలు గురించి భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకంగా ఉపయోగపడిందని, లండన్‌లో అంబేద్కర్ విద్య, పరిశోధన, ఆలోచనా పరంగా తనను తాను తీర్చిదిద్దుకున్నారన్నారు. అదే ఆయనను భారత రాజ్యాంగ నిర్మాతగా నిలిపింది అని ఆయన అన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాజేంద్రనగర్, విశాలభారతి :** తెలంగాణ పోలీస్ అకాడమీలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఏప్రిల్ 14 సందర్భంగా అకాడమీ ప్రాంగణంలోని ఏకశిలా భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న TGPA అసిస్టెంట్ డైరెక్టర్లు భరత్ మరియు రాంబాబు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాతగా డా. అంబేద్కర్ దేశానికి చేసిన అపార సేవలను స్మరించారు. రాజ్యాంగ రచనా కమిటీ ఛైర్మన్‌గా ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లనే దేశ ప్రజలు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి మౌలిక హక్కులతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నత గుర్తింపు పొందిన పత్రంగా నిలిచి, అనేక దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడంలో, సామాజిక న్యాయం సాధించడంలో అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, అబ్దుల్ నాయర్, ప్రవీణ్, రామకృష్ణ, శ్రీరాజ్, ఫణి తదితర అధికారులు మరియు సిబ్బంది పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

- డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలు ఎందరికో ఆదర్శం
- మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ అమ్మ
- పండగల మారిన పల్లెలు
- బైక్ ర్యాలీతో సందడిగా మారిన అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రం




**అశ్వారావుపేట, విశాలభారతి:**

భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల వ్యాప్తంగా వేడుకలు ఉత్సాహంగా, పండుగ వాతావరణంలో నిర్వహించబడ్డాయి. మండలంలోని పేటమాలపల్లి, అంబేద్కర్ నగర్, వినాయకపురం, నారాయణాపురం తదితర గ్రామాల్లో ప్రజలు భారీగా పాల్గొని ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు.మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ నగర్ తో పాటు మున్సిపాలిటీ పరిధిలోని పేటమాలపల్లి లో కూడా నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ అమ్మ, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వార్డ్ కౌన్సిలర్ దగ్గుమిల్లి నరేంద్ర దంపతులు,వాసవి క్లబ్ జోన్ చైర్మన్ దేవరాజ్, అంబేద్కర్ నగర్ అంబేద్కర్ యువసేన, మహిళలు, గ్రామస్థులు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, కేక్ కట్ చేసిన అనంతరం మిఠాయిలు పంచుకొని తమ సంతోషం వ్యక్తం చేశారు.అలాగే పేటమాలపల్లి లో అశ్వారావుపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ యాయాతి రాజు,అశ్వారావుపేట స్టేషన్ ట్రైనింగ్ మహిళ ఎస్సై అఖిల, మాల మహానాడు మండల నాయకులు అల్లాడి రామారావు, అల్లాడి రాము, అల్లాడి రామకృష్ణ, నీట్టా చింటూ, నక్క నరసింహ, అల్లాడి బాబీ, నందికొల రవీంద్ర, వనపర్తి సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్ తాటి మనిమ్మ, అల్లాడి ఐసుల రామారావు, అల్లాడి వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు. మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలు,సాంస్కృతిక కార్యక్రమాలు, సభలు అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించాయి. నాయకులు మాట్లాడుతూ సమానత్వం, విద్య, హక్కుల కోసం అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల అనంతరం పాల్గొన్న వారందరికీ భోజనాలు ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించారు.మొత్తంగా అశ్వారావుపేట మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా, ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.

## 16న అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశం



**విశాలభారతి,అబ్దుల్లాపూర్ మెట్ :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశం ఈ నెల 16వ తేదీన జరగనుంది. మండల పరిధిలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర చర్చ జరపడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ప్రారంభం కానుంది. ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరై అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేపట్టనున్నారు. ప్రజలకు సంబంధించిన పలు సమస్యలు, అభ్యర్థనలు కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు రానున్నాయి. సమావేశానికి సంబంధించిన అజెండాను ముందుగానే సిద్ధం చేసి సంబంధిత శాఖలకు పంపినట్లు అధికారులు పేర్కొన్నారు. సమావేశం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని యం పి డి ఓ శ్రీవాణి కోరారు.

## ఓఆర్ ఆర్ పై ప్రేమ జంటల హల్‌చల్



**రాజేంద్రనగర్, విశాలభారతి :** రాజేంద్రనగర్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్ పై వత చేసిన రిస్కీ బైక్ స్టంట్లు కలకలం రేపుతున్నాయి. సాధారణంగా టూ వీలర్లకు అనుమతి లేని ఈ హైస్పీడ్ మార్గంలో కొంతమంది ప్రేమ జంటలు ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ బైక్‌లపై ప్రమాదకర విన్యాసాలు చేయడం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం, బైక్‌లపై ప్రయాణిస్తున్న జంటలు "రాయ్ రాయ్" అంటూ అతివేగంతో ప్రయాణిస్తూ ఇతర వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు సృష్టించారు. ఇదే సమయంలో కారులో వెళ్తున్న ఓ వ్యక్తి ఈ దృశ్యాలను వీడియోగా చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, అది వైరల్‌గా మారింది. ఈ ఘటనపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టూ వీలర్లకు అనుమతి లేని ORRపై ఈ బైక్‌లు ఎలా ప్రవేశించాయనే అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణలో లోపాలున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వీడియో ఆధారంగా పోలీసులు స్పందించి, స్టంట్లు చేసిన బైక్‌లను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ORRపై పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం



**బోడుప్పల్, విశాలభారతి:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం బోడుప్పల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రతి భారతీయుడు అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎం ఎల్ ఏ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కరుణాకర్, బోడుప్పల్ ఈస్ట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్, కరుణాకర్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు జై కిషన్, సీనియర్ నాయకులు వేణు గోపాల్, రాజీ రెడ్డి, సతీష్, బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## బీసీ శివాజీ ఆర్మీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్ ప్రవీణ్ గౌడ్



**ముషీరాబాద్, విశాల భారతి:** తెలంగాణ బీసీ శివాజీ ఆర్మీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్ ప్రవీణ్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా విద్యానగర్ బీసీ భవన్ లో ఎంపీ ఆర్ కృష్ణయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్,చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.అనంతరం అరుణ్ కుమార్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలన చేయాలని సూచించారు. పూర్తిగా అవినీతి మాయమైందని ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది అన్నారు. ఎస్ ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ.బీసీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నా పై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన ఆర్ కృష్ణయ్య,ర్యాగ అరుణ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కవాడిపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయుడు, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కవాడిపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోలన్ ప్రసన్న లక్ష్మి రవీందర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు అంబేద్కర్ చేసిన త్యాగాలను, ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను సమాజంలో స్థిరపరచడంలో అంబేద్కర్ చేసిన కృషి అపారమని కొనియాడారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సెక్రటరీ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## అంబేద్కర్ చేసిన త్యాగాలు మరువలేనివి



**విశాలభారతి,అబ్దుల్లాపూర్ మెట్ :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేజ్-3లోని భూ పోరాట కేంద్రంలో ఘనంగా బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగింది.ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ.. భారతదేశంలో అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన త్యాగాలు అపూర్వమని, ఆయనంత త్యాగం మరెవరూ చేయలేదని పేర్కొన్నారు. తీవ్ర సామాజిక అన్యాయాల మధ్య జన్మించి, అనేక కష్టాలను అధిగమించి ప్రపంచస్థాయి విద్యను సాధించిన అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. కులవ్యవస్థ, అంటరానితనం, సామాజిక వివక్షలపై అంబేద్కర్ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. చదువుకునే అవకాశాలు లేకపోయిన కాలంలోనే ఆయన విద్య ద్వారా సమాజ మార్పుకు మార్గం చూపారని గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో మతపరమైన రాజకీయాలు పెరుగుతున్నాయని, ప్రజలను విభజించే శక్తులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను ఖండిస్తూ, దేశంలోని పీడిత వర్గాలకు రాజ్యాంగమే రక్షణ కవచమని స్పష్టం చేశారు. అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో కులవ్యవస్థ నిర్మూలన, సమానత్వ సాధన కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, మండల సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా, బికెఎంయు జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, పార్టీ నాయకులు సైదులు ముదిరాజ్, తైలి మధు, యేశాలి నర్సింహా, కందుల సుధాకర్, గణేష్, పొన్నాల యాదగిరి, పేరాల గోపి, ఆవుల యాదగిరి, వినోద్ నాయక్, వీరేష్, బిచ్చు నాయక్, క్రాంతి, బాల్ రెడ్డి, నాగేశ్వర్, లక్కీ, ప్రియా, శ్రీను, అన్నపూర్ణ, అశోక్, శోభన్, కావేరి, రాణి, రవళి, వీణ, సంధ్య, మమత తదితరులు, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

**ముషీరాబాద్,విశాలభారతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం తార్నాకలోని సండే మార్కెట్ వద్ద బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జింకల మల్లేష్, మధుకర్, శివ, యాదగిరి, రాకేష్, అరుణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ యూత్ లీడర్ రామేశ్వర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ జింకల మల్లేష్ తో కలిసి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు అంతా ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అంబేద్కర్ కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలపై పోరాటం చేస్తూ, సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి విద్యా, సమానత్వం, గౌరవం లభించే విధంగా కృషి చేసిన మహనీయుడని ఆయన కొనియాడారు. అంబేద్కర్ చేసిన అవిశ్రాంత కృషి ఫలితమే నేడు మన రాజ్యాంగం రూపొందించబడిందని, ప్రతి పౌరుడికి దీని ద్వారా సమాన హక్కులు లభిస్తున్నాయని తెలిపారు. నేటి యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అన్నదానం చేశారు.



## సిబిఐటిలో పోష్ పైన అవగాహన కార్యక్రమం

**విశాలభారతి:**




చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో గల చైతన్య సురక్ష - మహిళల భద్రత క్లబ్ ద్వారా, అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసిసి)సహకారంతో, "షీల్డ్ 2026" పేరుతో అవగాహన కార్యక్రమాన్ని ఏప్రిల్ 16న కళాశాల అసెంబ్లీ హాల్లో నిర్వహించనుంది. "షీల్డ్ పోష్ చట్టం ద్వారా సామరస్యం, సమగ్రత, సాధికారత, చట్టపరమైన అవగాహన & గౌరవాన్ని బలోపేతం చేయడం" అనే థీమ్ నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం, విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందికి పోష్ చట్టం (2013), మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు మరియు సంస్థ బాధ్యతలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తలుగా తెలంగాణ పోలీస్ (షీ టీమ్స్ ), మహిళల భద్రత విభాగానికి చెందిన డి ఎస్ పి డీసీపీ శ సీతా రెడ్డి మరియు పోష్ చట్ట నిపుణురాలు శుచీ బజాజ్ పాల్గొని, చట్టపరమైన వ్యవస్థలు, నిరోధక చర్యలు మరియు కార్యాలయంతో పాటు సామాజిక వాతావరణంలో పాటించాల్సిన భద్రతా విధానాలపై విలువైన సూచనలు అందించనున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు సురక్షితమైన మరియు గౌరవప్రదమైన విద్యా వాతావరణాన్ని ఏర్పరచడానికి ఎంతో అవసరమని, కార్యాలయ వేధింపుల నివారణలో అవగాహన మరియు ముందస్తు చర్యల ప్రాముఖ్యతను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రొఫెసర్ పి. వి. ఆర్. రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ, షీల్డ్ 2026 వంటి కార్యక్రమాలు విద్యార్థులు మరియు సిబ్బందికి చట్టపరమైన హక్కులు, సంస్థలో ఉన్న వ్యవస్థలపై అవగాహన కల్పించి, భద్రత మరియు గౌరవాన్ని కాపాడటంలో సామూహిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చైతన్య సురక్ష - మహిళల భద్రత క్లబ్ సమన్వయం చేస్తోంది. ఈ బృందంలో విద్యార్థి అధ్యక్షురాలు వైష్ణవి ఏ. దాస్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డా. జి. విజయలక్ష్మి , డా. ప్రసన్న రాణి ఆర్ , మరియు ఐసిసి సభ్యురాలు ఏ. సంగీత ఉన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్‌కు ఘన నివాళులు



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, సమాజ సంఘ సంస్కర్త డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 52వ డివిజన్ పెద్ద అంబర్‌పేట్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అరుంధతి యువజన సంఘం మరియు బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కమ్యూనిటీ భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, ర్యాలీగా పెద్ద అంబర్‌పేట్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఘనంగా పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ బ్రిటిష్ పాలనతో పాటు దేశంలోని ఆధిపత్య కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రూపొందించి భారతదేశానికి పటిష్ట పరిపాలన వ్యవస్థను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. దేశంలో అణచివేయబడ్డ నిమ్న వర్గాలు అభివృద్ధి చెందే రోజే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని పేర్కొంటూ, ఆయన ఆశయాల సాధన కోసం కట్టుబడి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుంధతి యువజన సంఘం సభ్యులు, బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు, స్థానిక యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మన ఆలోచన సాధన సమితి మాస్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఇవే మా ఘన నివాళులు అని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా, సంఘ సంస్కర్తగా, మహిళల హక్కుల కోసం విశేష కృషి చేశారని కొనియాడారు.అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థకు వ్యతిరేక పోరాటం, సమానత్వం సాధన, విద్యా మరియు కార్మిక హక్కుల పరిరక్షణలో ఆయన చేసిన సేవలను దేశం ఎప్పటికీ మరువదని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం "జై భీమ్, జై జై భీమ్" నినాదాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో దేవేందర్, కోలా భాస్కరరావు, ఆవుల వెంకట యాదవ్, పెదవుర బ్రహ్మయ్య, రామేశ్వర్, మంగిలిపల్లి శంకర్, కృష్ణమూర్తి, చంద్రశేఖర్ గౌడ్, మార్కండేయులు, కోరంగి దుర్గారాణి, కొప్పు పద్మ, సోమ కవిత, రమా ముదిరాజు, శ్యామల, ఇందు, రజిత, గోపోజు విజయలక్ష్మి, సదా లక్ష్మి, వెంకటేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హయత్ నగర్ డివిజన్లో అంబేద్కర్ జయంతి



**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా రోడ్ల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి తో కలిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్, ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పారంద స్వామి, పన్యాల జైపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**సికింద్రాబాద్, విశాలభారతి :** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సీతాఫల్మండి కూడలిలో తెదేపా సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... పెద, బడుగు, బలహీనవర్గాల శ్రేయస్సు కోసం, సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో తెదేపా బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, జగదీష్ గౌడ్, పుప్పాల విజయ్, చిరంజీవిరాజు, శేషిరెఖ, సాయి, మురళీకృష్ణ, చంద్రమోహన్, వెంకటస్వామి, రామారావు, శంకర్, గడ్డం ప్రసాద్, చందర్ ముదిరాజ్, శ్రీనుయాదవ్, బాలకృష్ణ, విక్రమ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## 6వ వార్డు బేతోలులో షేక్ యూసఫ్ ఘనంగా వేడుకలు




**మహబూబాబాద్ జిల్లా విశాలభారతి:** భారత రాజ్యాంగ పితామహుడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారబోసి అట్టడుగు వర్గా ప్రజల జీవితంలో వెలుగులు నింపిన బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135 జయంతి సందర్భంగా బేతోలు గ్రామంలో ఆ మహనీయుని స్మరించుకుంటూ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన రోజున యూసుఫ్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా గ్రామంలో కేకును కట్ చూసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాబా, గద్దపాటి సంతోష్, ఏర్పుల హుస్సేన్, షేక్ జావిద్, ఆదిముల్లా హుస్సేన్, ఏర్పుల రాజు, గద్దపాటి వేణు, పాల్వాయి రమేష్, పోలేపొంగు సర్వయ్య, ఆదిముల్లా ప్రతాప్, అనపర్తి హరిబాబు, నాగరాజు షేక్ రియాజ్, కిన్నెర నాగరాజు, ఎర్రం వరుణ్, స్పందనబోయిన మహేష్, రాసాల వెంకటేష్, సిరికొండ శివ, షేక్ ముజీబ్, షేక్ మున్న, షేక్ హజ్జు, పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



**శేరిలింగంపల్లి, విశాలభారతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి, మియాపూర్, హైదర్ నగర్ లో ముజఫర్ అహమ్మద్ నగర్, ఓంకార్ నగర్, నడిగడ్డ తండా తదితర బస్తీలలో ఎంసిపిఐ( యు ) ప్రజా సంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంసిపిఐ (యు) ప్రజా సంఘ నాయకులు,పల్లె మురళి, ఇస్లావత్ దశరథ్ నాయక్, అంగడి పుష్పలు మాట్లాడుతూ.. రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న భారత పాలకవర్గాలు పీడిత ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసాయని ఆందోళన వ్యక్తం చేశారు .డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పీడిత బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేపట్టాలన్నారు.దేశంలోని మానవాదులు ఈరోజు భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజా హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులైన కూడు,గూడు, గుడ్డ,విద్య,వైద్యం దేశ ప్రజలందరికీ ఉచితంగా అందే వరకు అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలంతా ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు ) ప్రజా సంఘ నాయకులు, కుంభం సుకన్య, తాండ్ర కళావతి, టి అనిల్ కుమార్, యార్లగడ్డ రాంబాబు, శివాని,విమల,లలిత,శ్రీలత,ఇక్రాన్ షేక్, కృష్ణ, ఇసాక్, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**విశాల భారతి, అబ్దుల్లాపూర్మెట్ :** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలు, కాలనీలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు, ప్రజలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో బీఆర్ఎస్వై ఇబ్రహీం పట్నం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మరియు అబ్దుల్లాపూర్ మెట్ వార్డ్ సభ్యులు మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం అంబేద్కర్ చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, యువజన సంఘాలు, దళిత సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్లాపూర్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుండె రాజు, గుండె శివ, వలిగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డా.అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్**



**సికింద్రాబాద్, విశాలభారతి :** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ ప్రదాత బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా. బౌద్ధనగర్ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ ఆ మహనీయుని విగ్రహానికి, వివిధ బస్తిలో జరిగిన జయంతి ఉత్సవాల్లో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. సమాజంలో అసమానతల తొలగింపునకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాబాసాహెబ్ చేసిన కృషి చిరస్మరణీయమని వారిని ఆదర్శంగా తీసుకోవాలని బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ అన్నారు ఈ నివాళి కార్యక్రమంలో రవి ప్రసాద్ గౌడ్, సాయి ప్రసాద్ గౌడ్, అంబాల రాజేశ్వర్, నాగరాజు,నాని, ప్రమోద్, లడ్డు, అరవింద్, శ్యామ్ రాజ్, సతీష్, జయంత్,బబ్లు,చక్రం, మల్లికార్జున్,అశోక్, నాగమణి, దీపక్, సూరి,గడ్డం ప్రసాద్, మహేష్,శేఖర్,రూప్, సాయి,రాము, హరి, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

**నివాళులర్పించిన కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్ రావు**



**పాల్వంచ విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని కేటీపీఎస్ తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 621/14 ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కేటీపీఎస్ 5,6దశలు, మేక ప్రభాకర్ రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యం నుండి కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి అంటరానితనం కుల వ్యవస్థను నిర్మూలించేందుకు అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని సేవలను ఎన్నడూ మరువలేమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఏడవ దశ సూర్యనారాయణ,సూపర్నెంట్ ఇంజనీర్స్ శివరాం రెడ్డి,యుగాపతి,జి రాజకుమార్ హరిలాల్ , మోక్ష వీర్, డిప్యూటీ సిసిఏ పీ.రామారావు తెలంగాణ స్టేట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 621/14 డిప్యూటీ జనరల్ సెక్రటరీ కూరపాటి రమేష్ రీజినల్ ప్రెసిడెంట్ వరి కూటి శ్రీనివాసరావు ఆర్గనైజేషన్ సెక్రటరీ రాజయ్య , ధర్మరాజు ఏడిఈ,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో విద్యపై మక్కువ పెంచుకోవాలి

**స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలక బత్తిని వీరయ్య.. ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు**



**పాల్వంచ, విశాలభారతి:** బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి విద్యపై మక్కువ పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని పాల్వంచ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంబేద్కర్ జీవిత చరిత్రను వివరించే పుస్తకాలను విద్యార్థులకు చిలకబతిని విద్యార్థులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు. దేశం గర్వించదగిన నాయకులను ఆదర్శంగా తీసుకొని ఉత్తమమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అన్వేష్, శేషు, లాయర్ అశోక్, నాగరాజు, మల్లేష్, సీతారాములు, సుధీర్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముజఫర్ అహ్మద్ నగర్‌లో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లివిశాల భారతి :** ముజఫర్ అహ్మద్ నగర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం బచ్చలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు మోహన్ ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కిరణ్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామ ప్రభు, కాంగ్రెస్ నాయకులు గంగాధర్, ఎం సి పి ఐ రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్, యువ నాయకుడు తిరుపతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడుతూ, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.



# మందలపల్లి గ్రామంలో అంబేద్కర్ 135 వ జయంతి

- గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ
- ఎమ్మెల్యే చేత జెండా ఆవిష్కరణ – అంబేద్కర్ భవనం నిర్మాణానికి హామీ గుర్తు
- పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం, ప్రతిజ్ఞ





**అశ్వారావుపేట, విశాలభారతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో సమన్వయంతో నిర్వహించారు. ఈ వేడుకలకు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం, మందలపల్లి ఎక్స్ రోడ్ వద్ద మరో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మత్తే వెంకటేశ్వరరావు (పోస్ట్ మాన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేస్తుండగా జైభీం నినాదాలతో మార్మోగింది.ఆ తదుపరి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, అంబేద్కర్ భావజాలాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే మందలపల్లిలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి ఇప్పటికే ఇచ్చిన హామీని గుర్తుచేసుకుంటూ, త్వరలోనే ఆ పనులు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. ఈ విషయంపై గ్రామ అంబేద్కర్ సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.అదేవిధంగా, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై చిన్నపిల్లలకు, డ్రైవర్లకు, స్వయంగా వాహనాలు నడిపే వారికి మార్గదర్శకాలు ఇచ్చారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన వయస్సు వచ్చే వరకు వాహనాలు నడపనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అనే సందేశాన్ని ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ జయంతిని విజయవంతం చేశారు.

# సత్తుపల్లిలో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహణ



- సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు
- సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు
- సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం సాధనలో అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకం

**సత్తుపల్లి విశాలభారతి :**

సత్తుపల్లి పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మరియు చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వర రావు మరియు ఇతర నాయకులు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాలకు హక్కులు సాధించడంలో ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు.అలాగే సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలు సమాజ నిర్మాణానికి అత్యంత అవసరమని, అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళా సంఘం నాయకురాలు నేతలపాటి ఝాన్సీతో పాటు చాలా రమేష్, మీసాల, సంపత్, వెంకట్రావు, కార్తీక్, కుమార్, ఆలీ, వెంకటేశ్వరరావు, సురేష్, నరేష్ రెడ్డి, సంతోష్, రాము తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చివరిగా, పాల్గొన్న వారందరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సంకల్పించి, సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణపై అఖిలపక్ష ఆగ్రహం

**రియల్ ఎస్టేట్ కంపెనీ చర్యలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్**



**విశాలభారతి,అబ్దుల్లాపూర్ మెట్టు :**

జీనియన్ విలాస్ రియల్ ఎస్టేట్ సంస్థ తమ లాభాల కోసం ప్రభుత్వ భూములపై కన్నేసి అనాజ్‌పూర్ గ్రామ పరిధిలోని వేముల కత్వ ఇంద్రసాగర్, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ భూములను ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు చెందిన ప్రభుత్వ భూములను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ కంపెనీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చట్టాలను ధిక్కరిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండల సీపీఐ కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ.. అనాజ్‌పూర్ గ్రామంలో నిర్మిస్తున్న రహదారి పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని, అయినప్పటికీ అధికారులు మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ భూములను కాపాడకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనాజ్ పూర్ గ్రామ సర్పంచ్ రచపాక నవనీత మహేష్,గ్రామ పాలక వర్గం సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికురాలి ఆకస్మిక మరణం

**కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని డిమాండ్**

**రాజేంద్రనగర్, విశాలభారతి :** అత్తాపూర్ సర్కిల్ పరిధిలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. శాస్త్రిపురం దానమ్మ జోపిడి ప్రాంతానికి చెందిన పి. బాలమణి (50) అనే పారిశుద్ధ్య కార్మికురాలు ఈరోజు ఉదయం అకస్మాత్తుగా మరణించారు. ఆమె గత 15 సంవత్సరాలుగా పరమేశ్వరి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (SHG) ద్వారా పారిశుద్ధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వచ్చారు. బాలమణికి నలుగురు ఆడ పిల్లలు ఉండగా, ఆమె మరణంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ \& ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మున్సిపల్ అధికారులతో మాట్లాడి, మరణించిన కార్మికురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అనంతరం వనంపల్లి జైపాల్ రెడ్డి, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు విక్రమ్, శ్రీకాంత్, వెంకటేష్, రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి టి. ఆనంద్, సాయిలు, రాజు తదితరులు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పెద్ద షాపూర్ గ్రామానికి వెళ్లి, బాలమణి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె కుమార్తెకు రూ.20,000లను దాన సంస్కారాల ఖర్చుల నిమిత్తం అందజేశారు. తదనంతరం బాలమణి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దాన సంస్కారాల అనంతరం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. అలాగే మున్సిపల్ అధికారులు మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.





# అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఘన నివాళులు

**హైదర్షా కోట్‌లో మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి**



**రాజేంద్రనగర్, విశాలభారతి :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా హైదర్షాకోట్ డివిజన్ పరిధిలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం ఎంతో గౌరవంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆలోచనలు, సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరించాలని సూచించారు. అలాగే అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారిని అభినందిస్తూ, రక్తదానం మహాదానం అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్ , అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు చరణ్ , నాయకులు రాజేష్ బాబు , సంజీవ్ రెడ్డి గారు, సురేష్ గారు, మహేందర్ రెడ్డి, ఈ. కృష్ణారెడ్డి, డబ్ల్యూ భాయ్ , శివ గారు, శ్రీకాంత్ , సుధాకర్ , దేవేందర్, కుమార్ గారు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా సాగి, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.

# చిన్న రావిరాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**విశాలభారతి,అబ్దుల్లాపూర్ మెట్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని చిన్న రావిరాల గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పబ్బత్ బాలకిషన్ గౌడ్, ఉప సర్పంచ్ సద్దిపల్లి శిరీష శంకర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ.. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు ఆకిటి రామకృష్ణారెడ్డి, నారెడ్డి రిషిత, సతీష్‌రెడ్డి, రాపోలు మల్లేష్, బండారి సత్యనారాయణ, మహిళా సంఘం అధ్యక్షురాలు కొమురవెల్లి రేణుక, కళ్లెం శ్రీధర్ రెడ్డి, కళ్లెం లింగారెడ్డి మరియు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేద్దాం



**సికింద్రాబాద్, విశాలభారతి :** భారతరత్న , భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నిజాంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారి సేవలను స్మరిస్తే ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజాంపేట, బండారు లేఔట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సుమన్ రావు, పద్మ ప్రసాద్,సతీష్ కృష్ణ, వెంకటేష్ ముదిరాజ్, నరసింహారెడ్డి,మల్లేశం, ఈశ్వరరావు, సిద్ధు తో పాటుగా అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి



**సికింద్రాబాద్, విశాలభారతి :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బౌద్ధ నగర్ డివిజన్ పార్సిగుట్ట లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.భారతీయ జనతా పార్టీ నాయకురాలు కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్, హనుమంతు ముదిరాజ్, దత్త సాయి, సత్యనారాయణ, శ్రీనివాసరావు, కొమురయ్య, సంఘం ప్రతినిధులు కొలిపాక మోహన్, బబ్లు, బైరి అమరావతి సురేష్,శ్యామ్ ముదిరాజ్ , సతీష్, వనమాల శ్రీనివాస్ నాగమణి ,సరిత,బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

**నివాళులర్పించిన కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్ రావు**



**పాల్వంచ, విశాలాభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని కేటీపీఎస్ తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 621/14 ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కేటీపీఎస్ 5,6దశలు, మేక ప్రభాకర్ రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యం నుండి కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి అంటరానితనం కుల వ్యవస్థను నిర్మూలించేందుకు అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని సేవలను ఎన్నడూ మరువలేమని తెలియజేశారు. చీఫ్ ఇంజనీర్ ఏడవ దశ సూర్యనారాయణ,సూపర్నెంట్ ఇంజనీర్స్ శివరాం రెడ్డి,యుగాపతి,జి రాజకుమార్ హరిలాల్ , మోక్ష వీర్, డిప్యూటీ సిసిఏ పీ.రామారావు తెలంగాణ స్టేట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 621/14 డిప్యూటీ జనరల్ సెక్రటరీ కూరపాటి రమేష్ రీజినల్ ప్రెసిడెంట్ వరి కూటి శ్రీనివాసరావు ఆర్గనైజేషన్ సెక్రటరీ రాజయ్య , ధర్మరాజు ఏడిఈ,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్ గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆమె మళ్లీ వార్తల్లో నిలవడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల ఆమె వ్యక్తిగత జీవితం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త రాజ్‌హిత్ ఇబ్రాన్‌తో ఆమె నిశ్చితార్థం జరిగిందని గతంలో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఇద్దరూ కలిసి ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోవడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే అనూహ్యంగా నివేదా తన సోషల్ మీడియా ఖాతా నుంచి ఆ ఫోటోలన్నింటినీ తొలగించడమే కాకుండా, అతడిని అన్‌ఫాలో చేయడం చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో రాజ్‌హిత్ మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నారనే వార్తలు వైరల్ కావడంతో, నివేదా పెళ్లి రద్దయ్యిందనే ప్రచారం బలపడింది. ఈ అంశంపై ఆమె అధికారికంగా స్పందించకపోయినా, నెటిజన్లు మాత్రం బ్రేకప్ జరిగిందని భావిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య నివేదా మళ్లీ తన సినీ కెరీర్‌పై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కాబోయే భర్త కోసం సినిమాలను పక్కన పెట్టిన ఆమె, ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. హీరోయిన్ పాత్రలతో పాటు, కీలకమైన సపోర్టింగ్ రోల్స్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. నటిగా వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడంలో ఎప్పుడూ ముందుండే నివేదా, ఈసారి మరింత బలమైన కథలతో ప్రేక్షకుల ముందుకు రావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2017లో మెంటల్ మదిలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నివేదా, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత చిత్రలహరి, బ్రోచేవారెవరురా సినిమాలతో నటిగా తన ప్రతిభను చాటుకుంది.

# ఆదర్శమూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- దిశ దశ ను నిర్దేశించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- ఉద్యమాల శిఖరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి
- అనాధ పిల్లల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహణ
- మహా జన సమితి ఆదివాసి రాష్ట్ర మహిళ కన్వీనర్ కంగాల రమణ కుమారీ



భద్రాచలం, విశాలభారతి: భద్రాచలం పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కారుణ్య అనాధ పిల్లల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి, ప్రముఖ పత్రిక విలేఖరి గడ్డం సుధాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనాధ పిల్లల ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కంగాల ర మ ణ కు మా రి , గడ్డం సుధాకర్ రావు, ప్రముఖ సీనియర్ న్యాయవాది సాధన పల్లి సతీష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అలవాల రాజా యువజన సంక్షేమ సమితి అధ్యక్షులు చింత నాగ ముత్యం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచం మెచ్చుకున్న మహా నాయకుడు అని వివక్షత రూపాలను ఎదుర్కొని మొక్కవోని దీక్షతో ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే మేధావిగా పేరు ప్రఖ్యాతలు పొందిన ఏకైక నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయకుండా ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదని ,మూతికి ముంత ముడ్డికి తాటాకు కట్టిన పరిస్థితి ఉండేదని, చదివితే నాలుకల కోసే పరిస్థితి నుండి వింటే చెవులకు సీసం పోసిన ఆనాటి పరిస్థితుల నుండి నేడు ప్రశ్నించి బ్రతికే అంత స్థాయికి తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తిని ఆయన ఆశయాన్ని మరువద్దని వాళ్లు గుర్తు చేశారు.

## అంబేద్కర్ ఆశయాలను అందరూ ఆచరించాలి



మణుగూరు, విశాలభారతి : రాజ్యాంగ నిర్మాతగా భారతదేశానికి దారి చూపిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అందరూ ఆచరించాలని ఏరియా జీఎం దుర్గం రాంచందర్, డీఎస్పీ రవీంద్రా రెడ్డి అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో మణుగూరులో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా జీఎం జెండాను ఆవిష్కరించగా, డీఎస్పీ గజమాలతో అంబేద్కర్ను అలంకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే కేవలం దళిత నాయకుడే కాదని, అన్ని వర్గాల ప్రజలు నేడు సమానత్వంతో అన్నిరకాల హక్కులను చట్టబద్ధంగా పొందగలుగుతున్నారంటే కేవలం అంబేద్కర్ కృషి ఫలితమే అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక విగ్రహాలు కలిగిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం సురక్ష బస్టాండ్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎస్వో 2 జీ ఎం శ్రీనివాస చారి, పర్సనల్ మేనేజర్ రమేష్, సీఐ నాగబాబు, ఎస్సైలు నగేష్, శ్రావణ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, అంబేద్కర్ సేవా సమితి ప్రతినిధులు మయ్యా శ్రీనివాస్, పిండిగ వెంకట్ , వేర్పుల రవి, దామల్ల వెంకన్న, మాలమహానాడు అధ్యక్షుడు వేర్పుల నరేష్, కార్యదర్శి బూర్గుల సతీష్, గౌరవాధ్యక్షుడు మద్దెల భద్రయ్య, వేర్పుల సురేష్, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, కార్మిక యూనియన్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



బూర్గంపాడు, విశాలభారతి: అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మన భద్రాద్రి వెల్ఫేర్ సొసైటీ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా బూర్గంపాడు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎడారి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. ఏప్రిల్, 14 అంబేద్కర్ జయంతిని యావత్ భారతదేశం ఘనంగా నిర్వహిస్తుంది. అదేవిధంగా ఏప్రిల్ 14ను ప్రపంచ నాలెడ్జ్ డే కూడా అంటారు. అంటే అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు,సాధనలు, త్యాగాలు, అవమానాలు, అన్నింటిని భరించి దేశ ప్రజల కోసం తన సర్వస్వాన్ని ధారపోసిన నాయకుడు, విద్యావంతుడు. తను రాసిందు రాజ్యాంగాన్ని దేశం కోసం, పోరాటం చేసిందు మన అందరి కోసం అని వివరించారు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సెనగ మల్లేష్, ట్రెజరరీ బిట్ర సాయి బాబా. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బర్ల ప్రభాకర్ విశాల భారతి , రాజశేఖర్ ప్రజా గర్జన , రవినాథ్ మన తెలంగాణ , ప్రసాద్ ఎ ఎస్ యన్ 24, సతీష్ హైదరాబాద్ పీపుల్స్ ప్రెస్ క్లబ్ మిత్రులు పాల్గొన్నారు.

## మొరంపల్లిబంజర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



బూర్గంపాడు, విశాలభారతి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బి ఆర్ ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, స్థానిక సర్పంచ్ బొర్రా సుభద్ర హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్రను, అంబేద్కర్ ఆశయాలను, సాధనలను తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించకపోతే ఏమైపోయే వాళ్ళమో అని అంబేద్కర్ వెలుగై రాకపోతే ఏ చీకటి మింగునో అని వ్యాఖ్యానించారు. తను రాసిందు రాజ్యాంగం దేశం కోసం, పోరాటం చేసిందు అందరికోసం, నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే తన జీవిత త్యాగఫలమే అని అంబేద్కర్ ని కొనియాడారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఈ కార్యక్రమన్ని నిర్వహించిన ఎస్సీ కాలనీ యూత్ ని ప్రత్యేకంగా పలువురు అభినందించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలభారతి: కరకాగూడెం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో మరియు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పోలబోయిన సుజాత మరియు ఎంపీడీవో శ్రీ డి.వి.వి. కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పుష్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి గురించి వివరించారు.ముఖ్యంగా యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ , ఉప సర్పంచ్ బుడగం రాము , మండల నాయకులు ఎర్ర సురేష్ గౌడ్ గౌడ్ ,మాజీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు , షేక్ రఫీ , ముంజాల సాయిబాబా , కరకపల్లి నాగేష్ ,పోలీస్ సిబ్బంది, వార్డ్ మెంబర్లు,ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి

పాల్వంచ, విశాలభారతి : దేశ ప్రజలు అభ్యున్నతి కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగని నేటి పాలకులు కాలరాస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశించిన స్థాయిలో బడుగు, బలహీన వర్గాలు ప్రజలకు ఆ మహనీయుడు రాజ్యాంగ అనే ఆయుధంతో అందించిన ఫలాలు అందట్లేదని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు సాధించిన రోజే ఆ మహనీయునికి నిజమైన నివాళి అర్పించిన వారు అవుతామని, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా దళిత, గిరిజనులపై జరుగుతున్న హింస పై స్పందించిన పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు వీ పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు ఇట్టి వెంకట్రావు,గిరి, నరేష్, గౌస్ పాషా, గుర్రం వెంకటరత్నం, రామాచారి, లాల్ పాషా అల్లి వెంకటేశ్వర్లు, కోమటి శ్రీను, జకీరయ్య,రాము, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షేక్ యూసఫ్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ జిల్లా విశాలభారతి: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి ఆరో వార్డు బేతోలు కు చెందిన ప్రముఖ భవన నిర్మాణ కార్మికులు భవన నిర్మాణ రంగంలో తనదంటూ ఒక ముద్ర వేసుకొని మహబూబాబాద్ జిల్లా పరిధి ప్రజలకు ప్రజా సేవ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల యొక్క ఆశీస్సులు పొందుతున్న షేక్ యూసుఫ్ జన్మదిన వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో కోర్టు కూడలి డాక్టర్ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు పలు పార్టీలు ప్రజాసంఘాలు మహబూబాబాద్ పట్టణ ప్రజల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుద్దెల రామ్మూర్తి పలువురు నాయకులు యూసుఫ్ ని సాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డల రామ్మూర్తి మాట్లాడుతూ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన రోజున యూసుఫ్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందకరమని తను కూడా అంబేద్కర్ ఆశయాల కోసం ప్రజా సేవ కోసం ఎంతో కృషి చేస్తూ మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలకు ప్రజా సేవ కార్యక్రమాలు చేపడుతూ పలువురి ఆశీస్సులు పొందుతున్నారు. ఇదే విధంగా తన సేవ కార్యక్రమాలను చేపడుతూ తన వృత్తిని కొనసాగించాలని కోరుకుంటున్నాము. అని ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం కేకును కట్ చేయడం జరిగింది.

## ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ : ఓఆర్ఆర్‌పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. హనుమకొండకు చెందిన వేద ప్రకాష్ రెడ్డి (37), సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, తన భార్య హిమ బిందు, 2½ సంవత్సరాల కుమారుడు అర్జున్‌తో పాటు తన బంధువు దుర్గా ప్రసాద్ రెడ్డి, అతని భార్య శ్రీజాతో కలిసి కారులో హనుమకొండ నుంచి బొంగులోరు వైపు ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద అంబర్‌పేట్ నుంచి బొంగులోరు టోల్‌ప్లాజా వైపు 101 కిలోమీటర్ వద్ద వారి కారు (KA 01 MV 4094, వోక్స్‌వ్యాగన్) ముందు వెళ్తున్న నీటి ట్యాంకర్ (AP 24 W 2003) ను ఢీకొట్టింది. ఆ సమయంలో ట్యాంకర్ మధ్య డివైడర్ పక్కన మొదటి లేన్‌లో చెట్లకు నీరు పోస్తూ ఉండటం గమనార్హం. ఈ ప్రమాదంలో వేద ప్రకాష్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చిన్నారి అర్జున్ (2½) కూడా మృతి చెందాడు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.